# మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

అమరావతి
సోమవారం
18-09-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 255
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

భాద్రపద మాసం, సోమవారం, తిథి : తదియ మ.12.39 వరకు, నక్షత్రం: చిత్త, మ:12.07 వరకు, వర్జ్యం: సా.06.07-07.50 వరకు, దుర్ముహూర్తం: మ.12.34-01.22 వరకు, రాహుకాలం: ఉ.07.38-09.09 వరకు




## తక్కువ వడ్డీతో ప్రభుత్వ రుణం..

పీఎం విశ్వకర్మను ప్రారంభించిన ప్రధాని

ఈ పథకం కోసం ప్రభుత్వం రూ.13వేల కోట్లను ఖర్చు చేయనుంది

అట్టడుగు వర్గాల ప్రజల కోసమే ప్రభుత్వం పని చేస్తోంది : ప్రధాని మోడీ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 :** సంప్రదాయ వృత్తులను ప్రోత్సహించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన 'పీఎం విశ్వకర్మ' పథకాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రారంభించారు. కొత్తగా ప్రారంభించిన అంతర్జాతీయ కన్వెన్షన్ సెంటర్ 'యశోభూమి'లో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రసంగించిన మోదీ.. అట్టడుగు వర్గాల ప్రజల కోసమే తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఈ పథకం కోసం రూ. 13వేల కోట్లను ప్రభుత్వం ఖర్చుచేయనుందని వెల్లడించారు. పీఎం విశ్వకర్మ యోజన కార్యక్రమం కోసం ప్రభుత్వం రూ.13వేల కోట్లను ఖర్చుచేయనుంది. దీని ద్వారా

..మిగతా 2లో

కొత్త పార్లమెంట్ భవనం నుంచి..



## కొత్త శకం ఆరంభం

పార్లమెంట్‌లో అఖిలపక్షం భేటీ

రాజ్‌నాథ్ అధ్యక్షతన సమావేశం ప్రారంభం

హాజరైన కేంద్రమంత్రులు, పలు పార్టీల ఎంపీలు

మహిళా, బీసీ రిజర్వేషన్ బిల్లును ఈ సమావేశాల్లో ఆమోదించాలని కాంగ్రెస్ డిమాండ్

సమావేశానికి తెలుగు రాష్ట్రాల నేతలు హాజరు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 :** ఐదు రోజుల పాటు పార్లమెంటు ప్రత్యేకంగా సమావేశం కానుంది. ఇందులో భాగంగా పార్లమెంటు లైబ్రరీ బిల్డింగ్‌లో ఆదివారం సాయంత్రం అఖిలపక్షం భేటీ జరిగింది. ఈ సమావేశాల్లో చర్చించే అంశాలు, ప్రవేశపెట్టే బిల్లులపై అన్ని పార్టీలకు ప్రభుత్వం తెలియజేసే అవకాశం ఉంది. ఈ సందర్భంగా సభ సజావుగా సాగేందుకు సహకరించాలని విపక్షాలను కోరనుంది. మరోవైపు సభలో పలు కీలక బిల్లులను ప్రవేశపెట్టాలని ప్రాంతీయ పార్టీలు డిమాండు చేస్తున్నాయి. ముఖ్యంగా ఈ సమావేశాల్లో మహిళా రిజర్వేషన్ బిల్లులను ప్రవేశపెట్టి, వాటికి

..మిగతా 2లో

### చంద్రబాబు అరెస్టు అక్రమం

అఖిలపక్షం భేటీలో చంద్రబాబు అరెస్టును ప్రస్తావించిన టీడీపీ 2





పాఠకులకు, ఏజెంట్లకు, ప్రకటనకర్తలకు, శ్రేయోభిలాషులకు వినాయక చవితి శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు. కావున మంగళవారం సంచిక వెలువడదు. పునఃదర్శనం బుధవారం

– యాజమాన్యం

## మీకు మిగిలింది.. 100 రోజులే!

## తెలంగాణ ఇచ్చింది మేమే.. అభివృద్ధి చేసేది మేమే



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నా కల

సోనియాగాంధీ

బీఆర్ఎస్ గద్దె దిగడం ఖాయం: రాహుల్

తుక్కుగూడ 'విజయభేరి' సభలో కాంగ్రెస్ అగ్రనేత ప్రసంగం

కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం కుట్ర

ఆ మూడు పార్టీలూ ఒకటే.. కలిసే పని చేస్తున్నాయి

ప్రజల సొమ్మును దోచుకుంటున్న బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌పై చర్యలేవి?

ప్రజల ఆకాంక్షలను గుర్తించి కాంగ్రెస్ ప్రత్యేక రాష్ట్రం ఇచ్చింది

కానీ అన్ని ప్రయోజనాలూ ఒక్క కేసీఆర్ కుటుంబానికే అందుతున్నాయి

మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు హామీలు అమలు చేస్తాం

ప్రజలంతా తమకు అండగా నిలవాలని విజ్ఞప్తి

మహిళల సాధికారత కోసం 'మహాలక్ష్మి' పథకం అమలు చేస్తామని హామీ

### మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే!

మోదీ, కేసీఆర్ మధ్య లోపాయికారీ ఒప్పందం: ఖర్గే



పూర్తి వివరాలు.. 5లో



## ఆసియా కప్ మనదే

వివరాలు... స్పోర్ట్స్ లో

ఆసియా కప్ ఫైనల్లో డిఫెండింగ్ చాంపియన్ శ్రీలంక చిత్తుచిత్తుగా ఓడింది. మొదట 50 ఓవర్లలో 50 పరుగులు చేసిన లంక.. అనంతరం 37 బంతుల్లోనే మ్యాచ్ అప్పగించింది.. ఏకపక్షంగా సాగిన ఈ మ్యాచ్‌లో భారత్ 10 వికెట్ల తేడాతో విజయం సాధించింది. లంకేయులు నిర్ధేశించిన 51 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని భారత ఓపెనర్లు 37 బంతుల్లోనే ఛేధించారు. దీంతో మరో 263 బంతులు మిగిలి ఉండగానే భారత్ జయభేరి మోగించింది. ఈ విజయంతో భారత్.. సగర్వంగా 8వ ఆసియా కప్ టైటిల్‌ను సొంతం చేసుకుంది.




## ఆరోపణలు నిరాధారం

సీమెన్స్‌పై చేస్తున్న ఆరోపణలన్నీ బోగస్ 2

మాజీ ఎండీ సుమన్ బోస్



## వెనక్కి తగ్గేదేలే..

చైనాపై ఒత్తిడి పెంచిన డబ్ల్యూహెచ్ఓ

**జెనీవా, సెప్టెంబర్ 17 :** కరోనా వైరస్ మహమ్మారి మూలాల నిర్ధారణలో చైనా కచ్చితంగా సహకరించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ గెబ్రెయెసస్ పునరుద్ఘాటించారు. వైద్యనిపుణుల బృందాన్ని అక్కడికి పంపించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. వూహాన్ ల్యాబ్ నుంచే కొవిడ్-19 వైరస్ బయటకొచ్చిందని ప్రపంచ వ్యాప్తంగా ఆరోపణలు వినిపిస్తున్న నేపథ్యంలో నిజనిర్ధారణకు పూర్తి సహకారం అందించాలని చైనాను మరోసారి కోరినట్లు ఓ అంతర్జాతీయ మీడియాకు ఆయన తెలిపారు. చైనాతో ద్వైపాక్షిక సమావేశాల్లోనూ ప్రపంచ దేశాలు ఈ విషయాన్ని చర్చకు తీసుకురావాలని ఆయన కోరారు. వూహాన్ ల్యాబ్‌లో పరిశోధనలకు అనుమతిస్తే, డబ్ల్యూహెచ్ఓ నుంచి బృందాన్ని పంపేందుకు

..మిగతా 2లో

## పవన్ వ్యాఖ్యలను తప్పుగా చూడట్లేదు

కేంద్ర పెద్దలతో చర్చించాక మా అభిప్రాయాలు చెబుతాం

బీజేపీ అధ్యక్షురాలు పురందేశ్వరి



**విజయవాడ, సెప్టెంబర్ 17 (మనం న్యూస్):** జనసేన తమ పార్టీతో పొత్తులోనే ఉందని బీజేపీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. ప్రధాని మోదీ జన్మదినోత్సవం సందర్భంగా విజయవాడలోని కోమల విలాస్ సెంటర్లో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురందేశ్వరి ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు చీరలు పంపిణీ చేశారు. అనంతరం మీడియాతో ఆమె మాట్లాడారు. పొత్తులపై జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేసిన వ్యాఖ్యలను మేం

..మిగతా 2లో



## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

నేటి నుంచి 26 వరకు శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలు

నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపు

టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి

**తిరుమల, సెప్టెంబరు 17 (మనం న్యూస్):** తిరుమల శ్రీవారి ఆలయంలో నేటి నుండి 26 వరకు జరుగనున్న శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆదివారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. ఇందులో

..మిగతా 4లో

## నాదెండ్ల అందుకే ఎదురుచూస్తున్నాడు

నారా లోకేష్ కంటే పవన్ కళ్యాణ్ హడావుడి ఎక్కువైంది

నైతిక విలువలు లేని వ్యక్తి పవన్ కళ్యాణ్

రెండు సున్నాలు కలిస్తే ఏమవుద్దీ.. అదే జరుగుద్ది

టీడీపీ, జనసేన పొత్తు తీర్మానం కోసమే మనోహర్ ఎదురుచూపులు

మంత్రి అంబటి ఫైర్



**అమరావతి, సెప్టెంబర్ 17 (మనం న్యూస్):** స్కిల్ డెవలప్మెంట్ స్కాం కేసులో అరెస్టై రిమాండ్ ఖైదీగా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్న చంద్రబాబు నాయుడు విషయంలో పవన్ కళ్యాణ్ ఎక్కువ హడావుడి చేస్తున్నాడని మంత్రి అంబటి రాంబాబు విమర్శించారు. చంద్రబాబుతో రక్త సంబంధం లేకపోయినా పవన్ కళ్యాణ్ చాలా గగ్గోలు పెడుతున్నాడన్నారు. చంద్రబాబు తనయుడు లోకేష్ కూడా చెయ్యని విధంగా రోడ్డు మీద పడుకుని ఏదో అయిపోతుందన్నట్లు హడావుడి చేశారని ఎద్దేవా చేశారు అంబటి రాంబాబు. నాదెండ్ల మనోహర్ టీడీపీ, జనసేన పొత్తు తీర్మానం చదివాడు. ఐదు ఏళ్లుగా నాదెండ్ల మనోహర్.. ఆ తీర్మానం చదవడం

..మిగతా 2లో

### మంచిమాట

నీ గమ్యం చేరే దారిలో
ఈర్ష్య పడే కళ్ళుంటాయి..
ఎత్తిచూపే వేళ్ళుంటాయి..
వ్యంగంగా మాట్లాడే నోళ్ళు
ఉంటాయి.. బెదిరావో నీ గమ్యం
చేరలేవు.. సాగిపో నిరంతరంగా..
పరిస్థితులు ఎప్పుడూ స్థిరం కాదు..
కష్టం ఎప్పుడు వృథా పోదు...

శుభోదయం



## పుట్టినరోజు నాడు ఢిల్లీ మెట్రోలో సందడి చేసిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 : ప్రధాని నరేంద్ర మోదీ తన పుట్టినరోజున పలు ప్రారంభోత్సవాల్లో పాల్గొననున్నారు. వాటిలో భాగంగా ఆయన మొదట ఢిల్లీ ఎయిర్ పోర్ట్ మెట్రో ఎక్స్‌టెన్షన్ లైన్‌ను ప్రారంభించారు. అనంతరం ప్రపంచంలోని అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ అయిన యశోభూమిని ప్రారంభించడానికి ఇదే మెట్రో రైలులో ప్రయాణించారు.

మెట్రో ప్రయాణం.. ఆదివారం ప్రధాని నరేంద్ర మోదీ ఢిల్లీ ఎయిర్ పోర్ట్ వరకు పొడిగించిన మెట్రో ఎక్స్‌టెన్షన్ లైన్ను ప్రారంభించి అనంతరం అదే మెట్రో రైలులో ప్రయాణించారు. ఈ సందర్భంగా సహచర ప్రయాణికులతో ఆయన కొంతసేపు మాటామంతీ జరిపారు. ఇదే క్రమంలో అనేక అంశాలను ప్రస్తావించిన ఆయన వాటిపై వారి అభిప్రాయాలను కూడా అడిగి తెలుసుకున్నారు. చిన్నారులతో ఆప్యాయంగా సంభాషించారు.

**చారిత్రాత్మక కట్టడం..**

ఇదే మెట్రో మార్గం కొత్తగా నిర్మించిన అతిపెద్ద కన్వెన్షన్ సెంటర్ యశోభూమి ద్వారక సెక్టార్ 21 మెట్రో స్టేషన్ ను అనుసంధానిస్తుంది. ఇదే రైలులో యశోభూమికి చేరుకుని ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ మొదటి దశను ప్రారంభిస్తారు. ఇక ఆయన ప్రారంభించిన ఈ మెట్రో సేవలు మధ్యాహ్నం మూడు గంటల నుంచే అందుబాటులోకి రానున్నాయి.

**పుట్టినరోజు శుభాకాంక్షలు..**

ఇక ఈ రోజు ప్రధాని నరేంద్ర మోదీ 73వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా రాజకీయ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. వీరిలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, మల్లికార్జున్ ఖర్గే, నితీష్ కుమార్, శరద్ పవార్, అభిషేక్ బెనర్జీ, పినరాయి విజయన్ తదితరులు ఉన్నారు.

**ప్రెసిడెంట్ విషెస్..**

రాష్ట్రపతి ముర్ము రాస్తూ భారత ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారికి పుట్టినరోజు సందర్భంగా మీకు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. మీ దూరదృష్టి, సంకల్పబలం తోపాటు మీ బలమైన నాయకత్వంతో మీరు 'అమృత్ కాల్'లో భారతదేశ సమగ్ర అభివృద్ధికి బాటలు వేయాలని కోరుకుంటున్నాను. మీరు ఎల్లప్పుడూ ఆరోగ్యంగానూ సంతోషంగానూ ఉండాలని కోరుకుంటూ మీ అద్భుతమైన నాయకత్వంలో దేశప్రజలకు అన్నివిధాలా ప్రయోజనాలు చేకూర్చాలని నేను దేవుడిని ప్రార్థిస్తున్నానన్నారు. ఇక యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ప్రధాని మోదీని నవ భారత రూపశిల్పిగా అభివర్ణించారు.

**ప్రధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్**

ప్రధాని నరేంద్ర మోదీ 73వ పుట్టినరోజు సందర్భంగా దేశవ్యాప్తంగా పలువురు రాజకీయ నాయకులు ఆయనకు ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఎక్స్(ట్విట్టర్) ద్వారా ప్రధానికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన తన అధికారిక ట్విట్టర్ అకౌంట్లో.. 'గౌరవనీయులైన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారికి 73వ పుట్టినరోజు సందర్భంగా నా శుభాకాంక్షలు' అని రాశారు.

## వెనక్కి తగ్గేదేలే..

సిద్ధంగా ఉన్నట్లు చైనాకి ఇప్పటికే లేఖ రాసినట్లు ఆయన గుర్తు చేశారు. యావత్ ప్రపంచాన్ని ఆందోళనకు గురిచేసిన కరోనా వైరస్ ఎక్కడి నుంచి వచ్చిందన్న దానిపై ఇప్పటి వరకు స్పష్టమైన సమాచారం లేదు. 2019 చివరిలో చైనాలోని వూహాన్ నగరంలో తొలి కేసు నమోదైంది. దీనిపై రెండు విభిన్న వాదనలు వినిపిస్తున్నాయి. వూహాన్‌లో వైరస్‌లపై పరిశోధన చేసే ల్యాబొరేటరీ నుంచే కొవిడ్-19 వైరస్ బయటకొచ్చిందని కొందరు చెబుతుంటే.. కొవిడ్ సోకిన జంతువు నుంచి మానవులకు వ్యాప్తి చెంది ఉండొచ్చని మరొక వాదన ఉంది. దీనిపై 2021లో డబ్ల్యూహెచ్ఓ ఓ నిజనిర్ధారణ కమిటీని వేసింది. చైనా వైద్య బృందంతో కలిసి పరిశోధనలు చేసిన ఆ కమిటీ.. ఉమ్మడి నివేదికను వెల్లడించింది. వూహాన్ మార్కెట్‌లో ఓ గబ్బిలం నుంచి ఈ వైరస్ మానవులకు సోకి ఉండొచ్చని చెప్పింది. మిగతా వివరాలను మాత్రం బహిర్గతం చేయలేదు. దీనిపై పలు అనుమానాలు వ్యక్తం కావడంతో నిజనిర్ధారణకు కేవలం డబ్ల్యూహెచ్ఓ బృందాన్ని మాత్రమే అనుమతించాలని డబ్ల్యూహెచ్ఓ పలుమార్లు కోరింది. దీనికి చైనా ఏమాత్రం అంగీకరించడం లేదు. అయినప్పటికీ, తమ దర్యాప్తును విరమించే ప్రసక్తే లేదని డబ్ల్యూహెచ్ఓ చీఫ్ చెబుతున్నారు. వైరస్ మూలాలపై కచ్చితంగా సమాచారం తెలుసుకుంటామని పలుమార్లు బహిరంగంగానే చెప్పారు. అమెరికా లాంటి అగ్రదేశాల నుంచి ఒత్తిడి వస్తున్నప్పటికీ వూహాన్ ల్యాబ్‌లో వైరస్ పుట్టుకపై నిజనిర్ధారణ చేసేందుకు చైనా నుంచి ఏమాత్రం మద్దతు లభించడం లేదు.

## చంద్రబాబు కనుసన్నల్లోనే స్కిల్ స్కాం: ఏపీ సీఐడీ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 : గత టీడీపీ ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో రూ. 371 కోట్లను మళ్లించినట్లు ఏపీ సీఐడీ మరోసారి స్పష్టం చేసింది. షెల్ కంపెనీలకు నిధులు మళ్లించినట్లు తమ విచారణలో తేలిందని పేర్కొంది. ఆనాటి ఒప్పందంతో తమకు సంబంధం లేదని సీమెన్స్ కంపెనీ చెప్పిందని, పక్కా ప్లానింగ్‌తోనే నిధులు మళ్లించినట్లు తేలిందని ఏపీ సీఐడీ పేర్కొంది. స్కిల్ స్కాంలో ప్రధాన సూత్రధారి చంద్రబాబేనని, ఆయన కనుసన్నల్లోనే స్కాం జరిగిందని తెలిపింది ఏపీ సీఐడీ. కాగా, ఈ స్కిల్ డెవలప్మెంట్ కేసులో ఏ-1 నిందితుడిగా ఉన్న చంద్రబాబు నాయుడు.. ప్రస్తుతం రిమాండ్ ఖైదీగా రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉన్నారు.



(మొదటిపేజీ తరువాయి)

# తక్కువ వడ్డీతో ప్రభుత్వ రుణం

లక్షల మంది చేతివృత్తుల కళాకారులకు లబ్ధి చేకూరనుంది. జీ20 అతిథులకు విశ్వకర్మ కళాకారులు తయారు చేసిన ఆకృతులను అందజేశాం. స్థానికంగా తయారయ్యే ఉత్పత్తులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు కొత్తగా అందుబాటులోకి వచ్చిన ఇండియా ఇంటర్నేషనల్ కన్వెన్షన్ అండ్ ఎక్స్‌పో సెంటర్ కీలక పాత్ర పోషిస్తుంది. దీనిద్వారా లక్షలమంది యువతకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. సమావేశాల టూరిజం విలువ రూ.25లక్షల కోట్లుగా ఉందని.. భారత్‌కు ఎన్నో అవకాశాలున్నాయి. కళాకారులు, చేతివృత్తుల వారు జీఎస్టీ నమోదిత దుకాణాల నుంచే టూల్‌కిట్లను కొనుగోలు చేయాలి. వినాయక చవితి, దీపావళి, ధంతేరాస్ వంటి పండుగల వేళ స్థానిక ఉత్పత్తులనే కొనాలి' అని ప్రధాని మోదీ ప్రజలకు పిలుపునిచ్చారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా సెప్టెంబర్ 17న ప్రారంభించిన ఈ విశ్వకర్మ పథకం ద్వారా ఓబీసీ సామాజిక వర్గానికి చెందిన 18 వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరనుంది. ఐదేళ్ల కాలంలో రూ.13వేల కోట్లను అందించనుంది. వడ్డీ రాయితీతో రుణాలను మంజూరు చేయనున్న ఈ పథకం ద్వారా దాదాపు 30 లక్షల కుటుంబాలకు ప్రయోజనం కలుగుతుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. కళాకారులు తమ నైపుణ్యాన్ని అప్గ్రేడ్ చేసుకోవడం, టూల్కిట్ ఇన్సెంటివ్, డిజిటల్ లావాదేవీలు, మార్కెటింగ్ను ప్రోత్సహించేందుకు వీలుగా ఈ రుణాలు మంజూరు చేస్తారు. తొలి విడతలో రుణ సాయంగా 5శాతం రాయితీ వడ్డీతో రూ.లక్ష (18 నెలల రీ-పేమెంట్) మంజూరు చేస్తారు. ఆ తర్వాత రెండో విడతలో 2లక్షల రుణం (30 నెలల రీపేమెంట్) ఇస్తారు. వడ్రంగులు, పడవలు తయారు చేసేవారు, ఆయుధాలు తయారు చేసేవారు, కమ్మరి, ఇనుప పరికరాలు తయారు చేసేవారు, ఇంటి తాళాలు తయారీదారులు, స్వర్ణకారులు, కుమ్మరి (కుండలు తయారుచేసేవారు), విగ్రహాల తయారీదారులు (మూర్తికార్, స్టోన్ కర్వర్, స్టోన్ బ్రేకర్), చర్మకారులు (చెప్పులు తయారుచేసేవారు), తాపీ పనిచేసేవారు (రాజ్‌మేస్త్రీ), బాస్కెట్/మ్యాట్/బ్రూమ్ మేకర్/నార తాళ్లు చేసేవారు; సంప్రదాయ బొమ్మలు తయారుచేసేవారు, క్షురకులు, పూలదండలు తయారు చేసేవారు, రజకులు, దర్జీలు, చేప వలల తయారీదారులు ఇందుకు అర్హులు. స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోట నుంచి ఈ పీఎం విశ్వకర్మ పథకాన్ని ప్రకటించారు.

# కొత్త శకం ఆరంభం

(మొదటిపేజీ తరువాయి)

ఆమోదం తెలపాలని బిజు జనతాదళ్, భారత్ రాష్ట్ర సమితి పట్టుబడుతున్నాయి. అఖిలపక్ష సమావేశంలో ధరల పెరుగుదల, నిరుద్యోగం, సామాజిక ఘర్షణలతోపాటు మణిపుర్‌లో పరిస్థితి వంటి అంశాలను లేవనెత్తుతామని కాంగ్రెస్ ఎంపీ ప్రమోద్ తివారీ పేర్కొన్నారు. అఖిలపక్ష భేటీ ప్రారంభానికి ముందు పార్లమెంటు ప్రాంగణంలో మీడియాతో మాట్లాడిన ఆయన.. ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ భేటీలో అన్ని విపక్ష పార్టీలూ మహిళా రిజర్వేషన్ బిల్లును ఈ పార్లమెంట్ సెషన్లోనే ఆమోదించాలని డిమాండ్ చేసినట్టు లోక్సభలో కాంగ్రెస్ సభాపక్ష నేత అధిర్ రంజన్ చౌధురి తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని విజ్ఞప్తి చేసినట్టు బీజేపీ మిత్రపక్షమైన ఎన్సీపీ రెబల్ వర్గం నేత ప్రఫుల్ పటేల్ వెల్లడించారు. ఈ బిల్లును ప్రవేశపెడితే ఏకగ్రీవంగా ఆమోదం పొందుతుందని తాము విశ్వసిస్తున్నామన్నారు. సెప్టెంబర్ 19న గణేష్ చతుర్థి శుభ సందర్భంలో పార్లమెంట్ కొత్త భవనంలోకి మారనుందన్నారు. కొత్త పార్లమెంట్ భవనం నుంచి కొత్త శకం ఆరంభం కావాలన్న బీజేడీ ఎంపీ పినాకి మిశ్రా.. మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించాలని కోరారు. కశ్మీర్‌లో ప్రాణాలు కోల్పోయిన భద్రతా సిబ్బందికి అఖిలపక్ష భేటీలో నివాళులర్పించినట్టు కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీ తెలిపారు. మహిళా రిజర్వేషన్ బిల్లుపై సరైన సమయంలో తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.

**ఎజెండా ఇదే..!**

19వ తేదీన కొత్త పార్లమెంటు భవనంలోకి మారుతున్న నేపథ్యంలో 18వ తేదీన 75ఏళ్ల పార్లమెంటరీ ప్రస్థానం గురించి చర్చించాలని ఇటీవల విడుదల చేసిన బులిటెన్‌లో లోక్‌సభ, రాజ్యసభలు వెల్లడించాయి. 18వ తేదీ ఉదయం సభా కార్యకలాపాలకు సంబంధించిన వివరాలను సభ ముగించిన వెంటనే ఉభయ సభల్లో 'రాజ్యాంగ నిర్మాణ సభ నుంచి ప్రారంభమైన 75 ఏళ్ల పార్లమెంటరీ ప్రస్థానం- విజయాలు, అనుభవాలు, జ్ఞాపకాలు, పాఠాలు' అన్న అంశంపై చర్చ జరుగుతుందని ప్రభుత్వం పేర్కొంది. తర్వాత 5 బిల్లులను ఉభయ సభల ముందుకు తీసుకు రానున్నారు. ఆగస్టు 3న రాజ్యసభ ఆమోదించిన ది అడ్వకేట్స్ సవరణ బిల్లు-2023, ద ప్రెస్ అండ్ రిజిస్ట్రేషన్ ఆఫ్ పీరియాడికల్స్ బిల్లు-2023 లోక్‌సభ ముందుకు రానున్నాయి. అయితే, ఇవేకాకుండా అకస్మాత్తుగా సంచలన అంశాలను సభ ముందుకు తేవడం మోడీ ప్రభుత్వానికి అలవాటని, ఈ సమావేశాల్లోనూ ఎవరూ ఊహించని అంశాన్ని సభ ముందుకు తీసుకురావొచ్చని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. గతంలో ఆర్టికల్ 370 రద్దు



బిల్లును అలాగే తెచ్చారని గుర్తు చేస్తున్నారు.

ఆదివారం సాయంత్రం జరిగిన ఈ అఖిలపక్ష భేటీలో లోక్‌సభలో ఉప సభాపక్షనేత రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రాజ్యసభ పక్షనేత కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషిలు పాల్గొన్నారు. కాంగ్రెస్ నేత అధీర్ రంజన్ ఛౌదరి, మాజీ ప్రధాని హెచ్డీ దేవేగౌడ, డీఎంకే కనిమొళి, టీడీపీ రామ్మోహన్ నాయుడు, టీఎంసీ డెరెక్ ఒబ్రెయిన్, ఆప్ తరపున సంజయ్ సింగ్, బీజేడీ సస్మిత్ పాత్ర, బీఆర్ఎస్ నుంచి కే.కేశవరావ్, వైఎస్సార్ నుంచి విజయసాయి రెడ్డి, ఆర్జేడీ మనోజ్ షా, జేడీయూ అనిల్ హెగ్డే, ఎస్పీ నుంచి రాంగోపాల్ యాదవ్‌లు అఖిలపక్ష సమావేశానికి హాజరయ్యారు.

**అఖిలపక్షం భేటీలో చంద్రబాబు అరెస్టును ప్రస్తావించిన టీడీపీ**

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ఆదివారం సాయంత్రం అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ భేటీలో టీడీపీ ఎంపీలు తమ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు వ్యవహారాన్ని లేవనెత్తారు. ఈ అంశాన్ని పార్లమెంట్‌లోనూ ప్రస్తావించనున్నట్టు చెప్పారు. అఖిలపక్ష భేటీ అనంతరం టీడీపీ ఎంపీ రామ్మోహన్ నాయుడు మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు అక్రమ అరెస్టును సమావేశంలో లేవనెత్తినట్టు చెప్పారు. ఇదే అంశాన్ని పార్లమెంట్‌లోనూ ప్రస్తావిస్తామన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కేసులో చంద్రబాబును సెప్టెంబర్ 9న సీఐడీ అధికారులు అరెస్టు చేయడం రాజకీయ ప్రకంపనలు సృష్టించిన విషయం తెలిసిందే. తెలుగు రాష్ట్రాలతో పాటు ప్రపంచ వ్యాప్తంగా చంద్రబాబు అక్రమ అరెస్టును తీవ్రంగా నిరసిస్తూ రోడ్లపైకి వచ్చి ఆయనకు మద్దతుగా నిలుస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సాయంత్రం కేంద్రం నిర్వహించిన అఖిలపక్ష భేటీలో ఈ అంశాన్ని టీడీపీ ఎంపీలు లేవనెత్తారు.

# సీమెన్స్‌పై చేస్తున్న ఆరోపణలన్నీ బోగస్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 17 : స్కిల్ డెవలప్మెంట్ కేసు నిరాధారమైందని సీమెన్స్ కంపెనీ మాజీ ఎండీ సుమన్ బోస్ అన్నారు. ఈ ప్రాజెక్టు నూరుశాతం విజయవంతమైందని.. దీనిలో ఏమాత్రం అవినీతి జరగలేదని చెప్పారు. టీడీపీ అధినేత చంద్రబాబు అరెస్ట్ తదితర పరిణామాల నేపథ్యంలో ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. 2021లోనే ప్రాజెక్టుకు సంబంధించిన శిక్షణ కేంద్రాలను రాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించామని తెలిపారు. '2014లో రాష్ట్ర విభజన జరిగినపుడు ఐటీ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ డెవలప్మెంట్ కోసం ముందుకొచ్చింది. 40 ప్రాంతాల్లో 200 ల్యాబ్స్ ఏర్పాటు చేశాం. 2021 నాటికి 2.32లక్షల మంది నైపుణ్యం సాధించారు. వారికి సర్టిఫికేషన్ ఇవ్వడంతో ఉద్యోగాలు చేస్తున్నారు. 2021 తర్వాత అనూహ్య పరిణామాలు చోటు చేసుకున్నాయి. గతంలో మెచ్చుకున్న ఏపీఎస్ఎస్డీసీ (ఏపీ స్టేట్ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్) ఈ ప్రాజెక్టు బోగస్ అని ఆరోపించింది. ఒక్క కేంద్రాన్నీ సందర్శించలేదు.. ఎక్కడా తనిఖీ చేయకుండా అక్రమాలు జరిగాయంటున్నారు. ఇలా ఎందుకు జరిగిందన్నది పెద్ద మిస్టరీ. ప్రాజెక్టులో ఏమాత్రం అవినీతి, మనీలాండరింగ్ జరగలేదు. సీమెన్స్ కంపెనీతో ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్కి మధ్య ఒప్పందం ఉంది. అన్నీ అధ్యయనం చేసిన తర్వాతే ఈ ప్రాజెక్టు ప్రారంభించాం.. అది విజయవంతమైంది. ఒక సాఫ్ట్‌వేర్‌పై యువతకి అవగాహన కల్పించినపుడు ఆ దానికి డిమాండ్ పెరుగుతుంది. మార్కెటింగ్లో భాగంగానే 90:10 ఒప్పందం జరిగింది. ప్రపంచవ్యాప్తంగా ఐటీ కంపెనీలు ఒప్పందాలు చేసుకుంటున్నాయి. సీమెన్స్‌పై చేస్తున్న ఆరోపణలన్నీ బోగస్. ఇప్పటి వరకు ఒక్క ఆధారం కూడా చూపలేదు. ఇదే తరహా ప్రాజెక్టును చాలా రాష్ట్రాల్లో అమలు చేశాం. ఈ వ్యవహారం న్యాయస్థానాల పరిధిలో ఉన్నందున అన్ని విషయాలు అక్కడే చెబుతాం అని సుమన్ బోస్ అన్నారు.




## అదో అహంకార, అవకాశవాదుల కూటమి : అనురాగ్



శిమ్లా, సెప్టెంబర్ 17 : కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన జమిలి ఎన్నికల విధానాన్ని ఇండియా కూటమి నేతలు వ్యతిరేకిస్తుండటంపై కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ మండిపడ్డారు. దీన్నిబట్టే ఆ కూటమికి ఒక సిద్ధాంతం గానీ, నాయకుడు గానీ లేనట్టు అర్థమవుతోందన్నారు. విపక్ష కూటమి అహంకారులు, అవకాశవాదుల కలయిక అని.. సనాతన ధర్మానికి హాని కలిగించే లక్ష్యంతో ఉందని ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోదీ(కౌశిక్‌జీ) పుట్టిన రోజు సందర్భంగా హిమాచల్ప్రదేశ్లో బీజేవైఎం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు కార్యక్రమాల్లో అనురాగ్ ఠాకూర్ పాల్గొన్నారు. దీన్ దయాళ్ ఉపాధ్యాయ్ ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు.అనంతరం విలేకర్లతో మాట్లాడుతూ.. 'ఒకే దేశం- ఒకే ఎన్నిక' ద్వారా దేశం సమయం, డబ్బును ఆదా చేయాలని ఇండియా కూటమి కోరుకోవడంలేదని.. ఎన్నికలను ఎదుర్కొనేందుకు భయపడుతున్నారన్నారు. విపక్ష కూటమి నేతలు నాలుగుసార్లు సమావేశమైనప్పటికీ ఒక నేతను గానీ, కన్వీనర్ను గానీ నియమించలేకపోయారంటూ ఎద్దేవా చేశారు. విపక్ష కూటమి వేషధారణ మాత్రమే మారింది తప్ప ప్రవర్తన, స్వభావం మాత్రం అలాగే ఉన్నాయని అనురాగ్ అన్నారు. రాజ్యాంగాన్ని అవమానించేందుకు, ధ్వంసం చేసేందుకు పూనుకొన్న తమిళనాడులోని మీ కూటమి నేతలను చూడండంటూ కాంగ్రెస్ నేత పి.చిదంబరాన్ని కోరారు. హిమాచల్ ప్రదేశ్లో వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించేందుకు వచ్చిన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీకి కేంద్ర ప్రభుత్వం చేసిన సాయం గురించి నేతలు చెప్పకపోవడం దురదృష్టకరమన్నారు. విపత్తు సమయాల్లోనూ కాంగ్రెస్ రాజకీయాలకు పాల్పడటం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. సీఎం సుఖ్వీందర్ సింగ్‌సుకు సొంత జిల్లా హమీర్పుర్లో మహిళపై ఇటీవల జరిగిన అకృత్యం హిమాచల్‌ప్రదేశ్‌కు అవమానకరమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణిస్తున్నాయన్నారు.

## పవన్ వ్యాఖ్యలను తప్పుగా చూడట్లేదు

(మొదటిపేజీ తరువాయి)

తప్పుగా చూడట్లేదు. బీజేపీ అధిష్ఠానానికి అన్నీ వివరిస్తానని పవన్ చెప్పారు. కేంద్ర పెద్దలతో చర్చించాక మా అభిప్రాయాలు చెబుతాం. పొత్తుల విషయం అధినాయకత్వమే చూసుకుంటుంది. చంద్రబాబు అరెస్టు విధానాన్ని తొలుత బీజేపీనే తప్పుపట్టింది. ఏపీ, తెలంగాణ బీజేపీ నేతలు ఈ అరెస్టును ఖండించారు. చంద్రబాబు అరెస్టు వెనుక బీజేపీ ఉందనేది అసత్య ప్రచారం. సీఐడీ ఏపీ ప్రభుత్వం ఆధ్వర్యంలో పనిచేస్తుంది అని పురందేశ్వరి అన్నారు.

## నాదెండ్ల అందుకే ఎదురుచూస్తున్నాడు

(మొదటిపేజీ తరువాయి)

కోసమే ఎదురుచూస్తున్నాడు. టీడీపీ, జనసేన ఇప్పుడు కాదు.. ఎప్పుడో కలిసి పోయాయి. పవన్ కళ్యాణ్ మాట్లాడేవన్నీ తప్పులే. టీడీపీ-జనసేన కలిస్తే ఏమవుద్దీ. రెండు సున్నాలు కలిస్తే ఏమవుద్దో.. అంతే జరుగుద్ది. చంద్రబాబు కంటే కూడా నైతిక విలువలు లేని వ్యక్తి పవన్ కళ్యాణ్.

**బీజేపీతో ఉంటూ టీడీపీతో పొత్తు..**

ఎన్డీఏలో ఉన్న పవన్ కళ్యాణ్ బీజేపీతో ఉంటూ టీడీపీతో పొత్తు పెట్టుకున్నాడు. నిజ జీవితంలో కూడా పవన్ ఒకరితో పెళ్లి, మరొకరితో సహజీవనం. పొత్తుతో జనసేన పార్టీ ప్రాణం తీశాడు పవన్. టీడీపీకి ప్రాణం పోయాలని అనుకున్న అది పవన్ వల్ల కాదు. లోకేష్ గతంలో సీఎం జగన్‌కు భయం పరిచయం చేస్తానన్నాడు. ఇప్పుడు దేవుడు భయాన్ని లోకేష్‌కు పరిచయం చేశాడు. చంద్రబాబు నన్నేం పీకారు అన్నాడు..దేవుడు జైల్లో పెట్టాడు. పవన్ కళ్యాణ్ నువ్వు చంద్రబాబు, లోకేష్ కంటే గొప్పోడివా. నీకు ఇవ్వాల్సిన పరిస్థితిలో దేవుడు అన్ని ఇస్తాడు. పవన్ నీ మానసిక పరిస్థితి ఏంటి.. ? ఎన్ని పెళ్లిళ్లు చేసుకున్నావ్. రాజకీయాలకు పనికిరాని వ్యక్తి పవన్ కళ్యాణ్. చంద్రబాబు తప్పు చేశాడు, చట్ట ప్రకారం శిక్ష ఎదుర్కోవాల్సిందే' అని అంబటి రాంబాబు ధ్వజమెత్తారు.

## టీడీపీతో జనసేన పొత్తు..

- పిచ్చోడికి మళ్లీ పెళ్లి లాంటిది: జోగి రమేశ్

అమరావతి, సెప్టెంబర్ 17 (మనం న్యూస్): టీడీపీతో జనసేన పొత్తుపై మంత్రి జోగి రమేష్ మండిపడ్డారు. ఇది పిచ్చోడికి మళ్లీ మళ్లీ పెళ్లి లాంటిదని ఎద్దేవా చేశారు. జైల్లో చంద్రబాబుతో మిలాఖత్ తరువాత లగ్నం కుదిరిందని అన్నారు. తాడు బొంగరం లేని వాళ్లతో పవన్ విస్తృత స్థాయి సమావేశాలు నిర్వహిస్తున్నారని దుయ్యబట్టారు. ఏపీలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకం అందుతోందని మంత్రి జోగి రమేశ్ అన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా సీఎం జగ్గన్ పవన్ అర్థరహితమైన విమర్శలు చేశారని మండిపడ్డారు. సీఎం జగన్ ఒంటిచేత్తో వైసీపీని స్థాపించారని అన్నారు. విపక్ష నేతగా ఒక్కడే 67 మందిని గెలిపించాడని చెప్పారు. ఆ తర్వాత 151 సీట్లు గెలిపించి సీఎం అయ్యారని అన్నారు.

## మిన్నంటిన ప్రజాగ్రహం

- చంద్రబాబు అరెస్టుపై వెల్లువెత్తిన నిరసనలు

అమరావతి, సెప్టెంబర్ 17 (మనం న్యూస్): టీడీపీ అధినేత చంద్రబాబు అక్రమ అరెస్టును వ్యతిరేకిస్తూ ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా ఆ పార్టీ శ్రేణులు, మహిళలు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. రిలే దీక్షలకు జనం పోటెత్తారు. జనసేన నేతలు, కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు. సీపీఐ ఆధ్వర్యంలో విశాఖలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో వివిధ పార్టీల నేతలు చంద్రబాబు అరెస్టు తీరును ఖండించారు. విశాఖ జిల్లా పెందుర్తిలో మాజీ మంత్రి బండారు సత్యనారాయణమూర్తి ఆధ్వర్యంలో మహిళలు కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని ర్యాలీ చేపట్టగా పోలీసులు అడ్డుకున్నారు. విజయనగరం జిల్లా గజపతినగరంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ ఆధ్వర్యంలో నాయకులు పాదయాత్ర ప్రారంభించగా పోలీసులు అరెస్టు చేశారు. అక్రమ కేసుల నుంచి చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావాలని వేడుకుంటూ ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో టీడీపీ నాయకులు ప్రత్యేక పూజలు చేశారు. చర్చి, మసీదుల్లో ప్రార్థనలు నిర్వహించారు. బాపట్ల జిల్లా రేపల్లెలో చేపట్టిన దీక్షలో చెరుకుపల్లి మండలం గూడవల్లికి చెందిన 81 ఏళ్ల వృద్ధురాలు రావి రాధాకృష్ణమ్మ (రాధమ్మ) పాల్గొన్నారు. ఆమె రోజంతా దీక్షలో ఉన్నారు. బాపట్ల జిల్లా కారంచేడులో స్థానిక నేతలు ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. ప్రకాశం జిల్లా కనిగిరి పట్టణంలోని నిరసన దీక్షలో శాసన మండలి మాజీ ఛైర్మన్ ఎం.ఎ.షరీఫ్ పాల్గొన్నారు. ముస్లిం మైనార్టీల అభ్యున్నతికి ఎంతో కృషి చేసిన చంద్రబాబు త్వరగా జైలు నుంచి బయటకు రావాలని ఆకాంక్షించారు. శ్రీకాకుళం నగరంలో తెలుగు యువత ఆధ్వర్యంలో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. అనంతపురంలో దీక్షలకు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది హాజరై మద్దతు తెలిపారు. చంద్రబాబు జైల్లో ఉన్నందున ఆయన స్వగ్రామమైన తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని నారావారిపల్లిలో వినాయక చవితిని జరుపుకోవటం లేదని గ్రామస్థులు తెలిపారు. ఆదివారం రాత్రి చంద్రబాబు ఇంటి ఎదుట కొవ్వొత్తులు వెలిగించి సంఘీభావం తెలిపారు.

# శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

తిరుమల, సెప్టెంబర్ 17, మనం న్యూస్: శ్రీవారి ఆలయంలో సెప్టెంబరు 18 నుండి 26వ తేదీ వరకు జరుగనున్నశ్రీవారిసాలకట్లబ్రహ్మోత్సవాలకు ఆదివారం సాయంత్రంశాస్త్రోక్తంగా అంకురార్పణ చేపట్టారు. ఇందులో భాగంగాశ్రీవారితరపున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లిబ్రహ్మోత్సవాలఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు.





### విశిష్టత...

వైఖానస ఆగమంలో అంకురార్పణ ఘట్టానికి విశేష ప్రాధాన్య ముంది. విత్తనాలు మొలకెత్తడాన్ని అంకురార్పణ అంటారు. ఉత్సవాలు విజయవంతం కావాని సంకల్పించడంతో పాటు స్వామివారి ఆశీస్సులు పొందడమే ఈ ఘట్టం ఉద్దేశం.

### సూర్యాస్తమయం తరువాతే...

మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే సూర్యుడు అస్తమించిన తరువాతే అంకురార్పణ నిర్వహిస్తారు. జ్యోతిష శాస్త్ర సిద్ధాంతాల ప్రకారం చంద్రుడిని 'సస్యకారక' అంటారు. ఈ కారణంగా పగటివేళ అంకురాలను ఆరోపింపచేయడం తగదు. సాయంత్రం వేళ మంచి ముహూర్తంలో అంకురార్పణ నిర్వహిస్తారు. అంకురార్పణంలో పలు పవిత్ర విత్తనాలు నాటడం తెలిసిందే. అంకురార్పణంలో నాటే విత్తనాలు బాగా మొలకెత్తుతాయి. విత్తనాలు బాగా మొలకెత్తడం వల్ల ఉత్సవాలు కూడా గొప్పగా నిర్వహించబడతాయి.

### అంకురార్పణ క్రమం...



విత్తనాలు నాటేందుకు పాలికలు అనే మట్టి కుండలను వినియోగి స్తారు. యాగశాలలో ఈ మొత్తం కార్యక్రమం నిర్వహిస్తారు. అత్రి అనే మహర్షి తన 'సముర్తార్చన అధికరణ' అనే గ్రంథంలో అంకురార్పణ క్రమాన్ని రచించాడు. అంకురార్పణ జరిగే రోజు మధ్యాహ్నం వేళ విత్తనాలను కొత్త పాత్రలో నీటిలో నానబెడతారు. అం కురార్పణ నిర్వహించే ప్రదేశాన్ని ఆవు పేడతో అలంకరిస్తారు. ఇక్కడ బ్రహ్మపీఠాన్ని ఏర్పాటు చేస్తారు. ఆ తరువాత మంట ద్వారా బ్రహ్మ, గరుడ, శేష, సుదర్శన, వక్ర తుండ, సోమ, శంత, ఇంద్ర, ఇసాన, జయ అనే దేవతలను ఆహ్వానిస్తారు. ఆ తరువాత భూమాతను ప్రార్థిస్తూ పాలికలను మట్టితో నింపుతారు. చంద్రుడిని ప్రార్థిస్తూ అందులో విత్తనాలు చల్లి నీరు పోస్తారు. ఈ పాలికలకు నూతన వస్త్రాన్ని అలంకరించి పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం సోమరాజ మంత్రం, వరుణ మంత్రం, విష్ణుసూక్తంపస్తారు. ప్రతిరోజూ ఈ పాలిక ల్లో కొద్దిగా నీరు పోస్తారు. ఈ మొత్తం కార్యక్రమం వేదమంత్రోచ్చారణ, మంగళవాయి ద్యాల నడుమ సాగుతుంది. ఈ కార్య క్రమంలో టీటీడీ ఛైర్మన్ శ్రీ భూ మన కరుణాకర రెడ్డి, ఈవో శ్రీ ఎవి. ధర్మారెడ్డి, జె ఇ ఓ శ్రీ వీరబ్రహ్మం, సివిఎస్వో శ్రీ నరసింహ కిషోర్, శ్రీ వారి ఆలయ డెప్యూటీ ఈవో శ్రీ లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



బుచ్చినాయుడు కండ్రిగ, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుధాకర్ నాయుడు ఆధ్వర్యంలో బుచ్చినాయుడు కండ్రిగ యువకులు, పెద్ద పాలివేడు యువకులు, సాఫ్ట్ వేర్ ఉద్యోగులు ఆదివారం నిరసన ర్యాలీ నిర్వహించారు.గల్లా రాజశేఖర్, బాలాజీ నాయుడు, ముని బాబు, దీపక్, దినేష్, మస్తాన్, ప్రవీణ్, రాజేష్, మనోజ్, ఉదయ్ మహిళా నాయకురాలు ఉషారాణి, రాధాకృష్ణ, సుబ్బారావు ముని రాజా, మన్మధరావు, రవి నాయుడు, బాబు నాయుడులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వం చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా ర్యాలీ నిర్వహించారు. నిరసన కార్య క్రమంలో వుయ్ వాంట్ జస్టిస్, మేము సైతశీచంద్రబాబుతో, చంద్రబాబునివెంటనే విడుదల చేయాలని, వైఎస్ జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

## మునిసిపాలిటీలో తిరుపతి గంగమ్మ దేవస్థానంలో ప్రత్యేక పూజా కార్యకమం



కుప్పం, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : కుప్పం మునిసిపాలిటీ సంబంధించితిరుపతి గంగమ్మ ఆలయంలో కుప్పం ముద్దు బిడ్డ శ్రీ నారా చంద్రబాబు నాయుడు తొందరగా విడుదల కావాలనిమరియు సంక్షేమ విభాగ కన్వీనర్ అయినటువంటి త్రిలోక్ ఆసుపత్రిలో ఉన్న వారు కోలుకోవాలని ఆలయంలో ప్రత్యేక పూజలు చేస్తున్న గుడుపల్లి మండల పార్టీ అధ్యక్షులు టీ. ఎమ్. బాబు నాయుడు మరియు తెలుగుదేశం పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

## శ్రీనివాససేతు ప్రతిష్టాత్మక ప్రాజెక్టును ప్రారంభించనున్న ముఖ్యమంత్రి

- కమిషనర్ హరిత ఐఏఎస్



తిరుపతి, సెప్టెంబర్ 17, మనం న్యూస్: తిరుపతి నగరానికే మణిహారంగా నిర్మించిన ప్రతిష్టాత్మక ప్రాజెక్టు శ్రీనివాస సేతును సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా ప్రారంభించుకోవడం ఎంతో సంతోషదాయకమని తిరుపతి నగరపాలక కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ అన్నారు. ఆదివారం ఉదయం ప్రారంభానికి సిద్దం అ



వుతున్న శ్రీనివాస సేతు ప్రాజెక్టు పనులను నగరపాలక కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వివరిస్తూ దాదాపు రూ. 650 కోట్లతో 6 కి.మీ నిర్మాణం తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్, టిటిడి సంయుక్తంగా నిర్వహించడం జరిగింది. శ్రీనివాస సేతు తి రుపతి, తిరుమల యాత్రికులకు, నగర ప్రజలకు అందుబాటులోకి రావడం ఎంతో గర్వకారణంగా భావిస్తున్నామని తెలిపారు. ఈ శ్రీని వాస సేతు వలన అటు శ్రీవారి భక్తులకు, ఇటు నగరంప్రజలకు ట్రా ఫిక్ సమస్యలు తీరుతాయని అన్నారు. కమిషనర్ వెంట మునిసిపల్ ఇంజినీర్ చంద్రశేఖర్, ఆఫ్కాన్స్ ప్రతినిధి రంగస్వామి, ఏఈకామ్ ప్ర తి నిధి బాలాజీ, తదితరులు ఉన్నారు.

## మదనపల్లిలో టైల్స్ వ్యాపారి కిడ్నాప్

- గుర్రంకొండ వద్ద పట్టుబడ్డ నిందితులు
- వ్యాపార లావాదేవీలే కారణం



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 17, మనం న్యూస్: మదనపల్లి పట్టణం అమ్మచెరువు మిట్టపై ఆర్కే టైల్స్ వ్యాపారి నగేష్ ను ఆదివారం సాయంత్రం రాయచోటికి చెందిన కొందరు కకిడ్నాప్ చేశారు. మార్గమధ్యంలోని గుర్రుకొండ సమీపంలో రోడ్డు తనిఖీలు చేస్తున్న పోలీసులకు కిడ్నాపర్లు పట్టు పడడంతో టై ల్స్ వ్యాపారి నగేష్ కిడ్నాప్ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. వివ రాల్లోకి వెళితే రాయచోటి రామా పురానికి చెంది న మరో టైల్స్ వ్యాపారికి రూ.30 నుండి రూ.50 లక్షల వరకు నగే ష్ బాకీ పడ్డా డు. నగేష్ ఆ డబ్బు చెల్లి ంచక పోవడంతో రామా పురానికి చెందిన కొందరు నగే ష్‌ను కిడ్నాప్ చేసినట్లు సమాచా రం. నగేష్ స్థానికం గా కూడా లక్షల్లో ఎగ్గొ ట్టినట్లు తెలిసింది. బా కీ డబ్బులు వసూలు చేసుకో వడానికి నగేష్ ను కిడ్నాప్ చేసినట్లు తెలిసింది. మదనపల్లిలో టైల్స్ వ్యాపారి కి డ్నాప్ వ్యవహారం బ యటకు పొక్కడం కలక లం రేపింది. చివరకు గుర్రుకొండ పోలీసు లు కిడ్నాపర్లను అదుపు లోకి తీసుకొని విచారి స్తున్నారని సమా చారం. పూర్తి వివరాలను పోలీసులు వెల్లడించాల్సి ఉంది.

## పనపాకంలో చెవిరెడ్డి ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ

- వినాయక చవితి సందర్భంగా చెవిరెడ్డి దాతృత్వం
- పర్యవరణ హితంగా ప్రతిమలు పల్లెల్లో యువత కేరింతలు



చంద్రగిరి, సెప్టెంబర్ 17, మనం న్యూస్: చంద్రగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డిలు సొంత నిధులతో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలను గ్రామ గ్రామానికి ఉచితంగా అందజేశారు. అందులో భాగంగా పనపాకం పంచాయతీలో 407 విగ్రహాలను అన్ని గ్రామాలకు స్థానిక నాయకులు ద్వారా వాలంటీర్లచే అందజేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ పంచాయితీలోని 18 గ్రామాలలో పర్యావరణాన్ని పరిరక్షిస్తూ మట్టితో చేసిన విగ్రహాలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లు స్థానిక నాయకులకు అందజేయడంతో ఏ గ్రామానికి ఆ గ్రామంలో స్థానిక నాయకులు వాలెంటీర్లు ద్వారా ప్రజలకు అందజేస్తున్నామన్నారు. ఇందులో అరిగిలవారిపల్లి, తువ్వసేనువారి పల్లి, పాకాలవారి పల్లి, కందులవారిపల్లి,బోడిగుట్టవారి పల్లి హెచ్‌డబ్ల్యూ, పనపాకం పేట, అమాసవారిపల్లె,గ్రామాలకు 9 అడుగులు వినా యక మట్టి విగ్రహాలను అందజేశామన్నారు. మిగిలిన ఒక అడుగు ఎత్తు 400 మట్టి విగ్రహాలను గ్రామాల్లోని ప్రజలకు అందజేశామన్నారు. ఎమ్మెల్యే, తుడా ఛైర్మన్లు, ఆధ్యాత్మికం, అనిర్వచనీయంగా గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేశారు.భారీ సంఖ్యలో యువత విగ్రహాల కోసం తరలి రావడంతో పంపిణీ చేశామన్నారు. గణపతి ప్రతిమలకు ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం విగ్రహాలను పంపిణీ చేశారు.ప్రతి గ్రామంలో విగ్రహాలు కావాలని ముందుగానే కమిటీ ఏర్పడి లిస్టు ఎమ్మెల్యే కార్యాలయంకి అందచేయడంతో విగ్రహాలను పంచాయతీకి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి లు అందజేయడంతో స్థానిక నాయకులు అన్ని గ్రామాలలో వాలంటీర్ల ద్వారా ప్రజలకు అందజేశామని అన్నారు. ఆధ్యాత్మిక వాతావరణంలో సాంప్రదాయ పద్ధతిగా వినాయక చవితిని జరుపుకోవాలని ఉద్దేశంతో ప్రతి ఏటా గణపతి విగ్రహాలను ఉచితంగా అందజేస్తున్నారన్నారు. అందులో భాగంగా ఈ ఏడాది కూడా పంచాయతీలో 407 విగ్రహాలనుఅందజేస్తున్నామన్నారు. ముఖ్యంగా యువతలో భక్తి భావం పెంచి వారిని సన్మార్గంలో నడిపేందుకు ఇలాంటి ధార్మిక కార్యక్రమాలను ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి,తుడా ఛైర్మన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి,లు యువతకు ప్రాధాన్యతిస్తున్నారు.అన్ని గ్రామాల్లో యువత, గ్రామ పద్దలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి జరుపుకోవాలని నాయకులు కోరారు.ఈకార్యక్రమంలో వైఎస్ యంపిపి వెంకటరత్నం, జూపార్కుడైరెక్టర్ మణియాదవ్, పంచాయతి అధ్యక్షులు,పానేటి చెంగల్రాయులు,మదనపల్లె మాజీ మున్సిపల్ ఛైర్మన్,సప్తగిరి హోటల్ అధినేత, శివప్రసాద్, నాగభూషణం, కసాగోపాల్, మునేంద్ర, మురళి, వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు ఆత్మహత్యాయత్నం



మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 17, మనం న్యూస్ : కుటుంబ సమస్యలతో ఓ రైతు ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. నిమ్మనపల్లి మండలంలో ఆదివారం చోటు చేసుకున్న ఘటనపై బాధితుని కుటుంబీకులు పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నిమ్మనపల్లి మండలం, వెంగళకురప్పల్లికి చెందిన రైతు వెంకటరమణ (48) ఇంట్లో ఆర్థిక ఇబ్బందులు కారణంగా జీవితంపై విరక్తి చెందాడు. వినాయక చవితి పండుగకు సరుకులు తీసుకురావాలని భార్య కోరడంతో ఆర్థిక సమస్యల కారణంగా తీసుకురాలేకపోయాడు. దీంతో తీవ్ర మనస్తాపం చెందిన రైతు పొలం దగ్గరికెళ్ళి టమోటా చెట్లకు కొట్టడానికి తెచ్చిన పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబీకులు గమనించి అతన్ని చికిత్స నిమిత్తం 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా, డాక్టర్లు పరీక్షించి వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు.

# సీఎం, పీఎంలకు ఋణపడి ఉంటాం

- రాష్ట్ర హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్
- డిమాండ్ల పరిష్కారానికి జగన్ మోడీ లు హామీ
- ఈనెల బెంగళూరులో 22న దక్షిణ భారత ఉత్సవం
- ఆరు రాష్ట్రాల నుంచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ టూరిజం ప్రిన్సిపల్ సెక్రెటరీ ఆహ్వానం
- మీడియాతో తెలుగు రాష్ట్రాల హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అధ్యక్షులు ఆర్.వి స్వామి వెంకట్ రెడ్డి తిరుపతి అధ్యక్షులు చిల్లీస్ అంజి




తిరుపతి, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో టూరిజం ని డెవలప్మెంట్ చేయడంతో పాటు హోటల్ అండ్ రెస్టారెంట్ స్ చిన్న పరిశ్రమ రంగాలను అభివృద్ధి చేస్తామని ఏపీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి భారత ప్రధాని నరేంద్ర మోడీ హామీ ఇవ్వడంపై రాష్ట్ర హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ అసోసియేషన్ వారి ఇద్దరికీ ఋణపడి ఉంటామని ఆ అసోసియేషన్ ఏపీ తెలంగాణ రాష్ట్రాల హోటల్స్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్ వి స్వామి వెంకటరెడ్డి తిరుపతి అధ్యక్షులు వీరాంజనేయులు (చిల్లీస్ అంజి) తెలియజేశారు. తిరుపతిలోని ఓ హోటల్లో ఆదివారం వారు మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ యజమానులు ప్రతినిధులు మూడు ప్రధాన సమస్యలతో బాధపడుతున్నారని ఒకటి రాత్రి 12 గంటల వరకు హోటల్స్ తెలిసి ఉంచుకోవచ్చని జీవో ఉన్న పోలీసులు ఇబ్బంది పెడుతున్నారని తెలిపారు. రెండవది హోటల్ అండ్ రెస్టారెంట్స్‌ను చిన్న పరిశ్రమలుగా గుర్తించాలని ఇప్పటికే కర్ణాటక మహారాష్ట్రల్లో వాటిని చిన్న పరిశ్రమలుగా గుర్తించిన విషయాన్ని మంత్రి ఆర్కే రోజా ప్రోత్సాహం సహాయ సహకారాలతో సీఎం పి యం రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి టూరిజం ప్రిన్సిపల్ సెక్రటరీ దృష్టికి తీసుకువెళ్లిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే మూడవ డిమాండ్ రాష్ట్రంలో విశాఖపట్నం విజయవాడ తిరుపతి మూడు ప్రాంతాల్లో హోటల్ అండ్ రెస్టారెంట్లో పనిచేస్తున్న వారికి స్కిల్ డెవలప్మెంట్ టూరిజం విభాగంతో అనుసంధానమై శిక్షణ ఇచ్చేందుకు అవసరమైన స్థలాన్ని ఇవ్వాలని అసోసియేషన్ తరపున కోరామన్నారు. ఈ మూడు ప్రధాన డిమాండ్ల పరిష్కారానికి సానుకూలంగా సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిఎం నరేంద్ర మోడీ మంత్రులు ఆర్కే రోజా అమర్నాథ్ టూరిజం శాఖ ఉన్నతాధికారులు సహాయ సహకారాలు అందిస్తామని చెప్పడం సంతోషంగా ఉందన్నారు. అంతేకాకుండా చిన్న స్థాయి పరిశ్రమలను దేశంలో అభివృద్ధి చేసేందుకు నరేంద్ర మోడీ రూ. 14 వేల కోట్లు నిధులు ఇస్తామని చెప్పడం అభినందనీయమన్నారు. దీనిలో భాగంగా ఈ నెల 22వ తేదీన బెంగళూరులో దక్షిణ భారత ఉత్సవం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ఆరు రాష్ట్రాల టూరిజం శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ హాజరై హోటల్స్ అండ్ రెస్టారెంట్స్ సమస్యల పరిష్కారానికి ఓ మార్గం దొరుకుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. మొదటగా రాష్ట్ర హోటల్స్ అండ్ అసోసియేషన్ బలోపేతములో భాగంగా తిరుపతి హోటల్స్ అండ్ రెస్టారెంట్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇందులో ప్రధానంగా యువతకు ప్రాధాన్యత ఇచ్చినట్లు వారు చెప్పారు. తిరుపతి హోటల్స్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ అధ్యక్షులుగా వీరాంజనేయులు ( చిల్లీస్ అంజి) సెక్రటరీగా నితిన్ చక్రవర్తిని ట్రెజరర్ గా శ్రీహరి లతో పాటు నూతన కార్యవర్గాన్ని మెంబర్లను ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఘనంగాస్థానిక బీమాస్ రెసిడెన్సీలో ఆదివారం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని హోటల్స్ అండ్ అసోసియేషన్ యజమానులు ప్రతినిధులు మేనేజర్లు అసోసియేషన్ రాష్ట్ర జిల్లా తిరుపతి నేతలు సభ్యులు రాష్ట్ర సెక్రటరీ నాగరాజు ట్రెజరర్ పూర్ణ చంద్ జోనల్ ఉపాధ్యక్షులు చిన్నపరెడ్డి ఏపీ రాష్ట్ర హోటల్ అండ్ రెస్టారెంట్ మాజీ అధ్యక్షులు బాలకృష్ణారెడ్డి శ్రీనివాసులు రెడ్డి శ్రీకృష్ణ బట్ ఎం వెంకయ్య డిఆర్ కుమార్ స్వామి రెడ్డి వీరాజ్ రాయల్ తదితర ప్రముఖులు అసోసియేషన్ నేతలు పలువురు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆరోగ్య అవగాహన సదస్సు

- విజయవంతం నడకతో గుండె పదిలం
- డా. చంద్రశేఖర్ రెడ్డి
- గుండె సంబంధిత వ్యాధినిపుణులు



తిరుపతి, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : శ్రీ మారుతి హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ మరియు ప్రకాశం పార్క్ వాకర్ అసోసియేషన్ సహకారంతో గుండె సమస్యలపై డాక్టర్ పి చంద్రశేఖర్ రెడ్డి, డి.ఎం. కార్డియాలజీ పర్యవేక్షణలో ఉచిత అవగాహన సదస్సు, సూచనలు మరియు ఉచిత వైద్య శిబిరం నిర్వహించి షుగరు బిపి పరీక్షలు మందులు పంపిణీ చేయడం జరిగింది, ఈ సందర్భంగా డాక్టర్ పి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ మారుతి హాస్పిటల్ నందు కార్డియాలజీ డిపార్ట్మెంట్ కు సంబంధించి ఆధునిక పరికరాలు కూడిన కాథ్ లాబ్, ఐసియు సౌకర్యం కలదు అని తెలియజేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మారుతి కృష్ణ మాట్లాడుతూ ప్రజల్లో ప్రజలకు అవగాహన కల్పించడానికి మారుతి హాస్పిటల్ ద్వారా ఉచిత బేసిక్ లైఫ్ సపోర్ట్ ట్రైనింగ్ ను నిర్వహిస్తున్నామని తెలియజేయుటకు సంతోషిస్తున్నామని చెప్పారు. తరువాత లయన్స్ క్లబ్ అఫ్ తిరుపతి సెవెన్ హిల్స్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్ మాట్లాడుతూ మానవుని శరీరంలో ముఖ్యమైనది గుండె అని దానిని పదిలంగా ఉంచుకునేందుకు నడక మరియు వ్యాయామం, యోగ వంటివి ప్రతినిత్యం క్రమంతప్పకుండా చేయాలనీ సూచించారు. ప్రతి ఆరు నెలలకొకసారి డాక్టర్ ని సంప్రదించి గుండె సంబంధిత పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మారుతీ హాస్పిటల్స్ గుండె వ్యాధి నిపుణులు డా. చంద్రశేఖర్ రెడ్డి, హాస్పిటల్ మేనేజర్ జాన్ చౌదరి, లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఆర్కాట్ కృష్ణప్రసాద్, మునిసిపల్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకట్ రెడ్డి,కార్యదర్శి గోపినాథ్, లయన్స్ క్లబ్ కార్యదర్శి జగన్నాధం, బెల్లంకొండ సురేష్, సుబ్బయ్య, వెంకటముని, బాసికర్ల రఘు, యోగ వెంకటేష్, రామారావు, శ్యాంబోలు హరి మరియు మారుతీ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చంద్రబాబు క్షేమం కోరుతూ సత్యమ్మ ఆలయంలో పూజలు

బంగారుపాలెం, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : మండలంలోని మంగళపల్లి పంచాయతీ కుప్పలపల్లి గ్రామంలో గ్రామ దేవత అయిన సత్తెమ్మ ఆలయంలో మంగళపల్లి సర్పంచ్,రాష్ట్ర సర్పంచుల సంఘం కార్యదర్శి కుప్పాల మురళి ఆధ్వర్యంలో అలాగే తెలుగుదేశం పార్టీ అభిమానులు గ్రామస్తులు జనసైనికులు సత్యమ్మకు ఘనంగా పూజలు నిర్వహించి చంద్రబాబు నాయుడు క్షేమంగా తిరిగి రావాలని కోరుతూ పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మంజుల సుబ్రహ్మణ్యం. కుప్పాల రవి. గురు స్వామి. మునస్వామి. భరత్. ముని కుమార్. జస్వంత్. ఉష. రూప. జయబున్. ముబారక్. కుప్పాలపల్లి గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలకు

# శాస్త్రోక్తంగా అంకురార్పణ



(మొదటిపేజీ తరువాయి)

భాగంగా శ్రీవారి తరపున సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఊరేగింపుగా వెళ్లి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అంకురార్పణ కార్యక్రమాల్లో భాగంగా ఆలయంలోని యాగశాలలో భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్టమన్నులో నవధాన్యాలను నాటారు. వైఖానస ఆగమోక్తంగా అంకురార్పణ ఘట్టం నిర్వహించారు.

విశిష్టత.. వైఖానస ఆగమంలో అంకురార్పణ ఘట్టానికి విశేష ప్రాధాన్యముంది. విత్తనాలు మొలకెత్తడాన్ని అంకురార్పణ అంటారు. ఉత్సవాలు విజయవంతం కావాలని సంకల్పించడంతో పాటు స్వామివారి ఆశీస్సులు పొందడమే ఈ ఘట్టం ఉద్దేశం.

సూర్యాస్తమయం తరువాతే.. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే సూర్యుడు అస్తమించిన తరువాతే అంకురార్పణ నిర్వహిస్తారు. జ్యోతిష శాస్త్ర సిద్ధాంతాల ప్రకారం చంద్రుడిని 'సస్యకారక' అంటారు. ఈ కారణంగా పగటివేళ అంకురాలను ఆరోపింపచేయడం తగదు. సాయంత్రం వేళ మంచి ముహూర్తంలో అంకురార్పణ నిర్వహిస్తారు. అంకురార్పణంలో పలు పవిత్ర విత్తనాలు నాటడం తెలిసిందే. అంకురార్పణంలో నాటే విత్తనాలు బాగా మొలకెత్తుతాయి. విత్తనాలు బాగా మొలకెత్తడం వల్ల ఉత్సవాలు కూడా గొప్పగా నిర్వహించబడతాయి.

అంకురార్పణ క్రమం.. విత్తనాలు నాటేందుకు పాలికలు అనే మట్టి కుండలను వినియోగిస్తారు. యాగశాలలో ఈ మొత్తం కార్యక్రమం నిర్వహిస్తారు. అత్రి అనే మహర్షి తన 'సమూర్తార్చన అధికరణ' అనే గ్రంథంలో అంకురార్పణ క్రమాన్ని రచించాడు. అంకురార్పణ జరిగే రోజు మధ్యాహ్నం వేళ విత్తనాలను కొత్త పాత్రలో నీటిలో నానబెడతారు. అంకురార్పణ నిర్వహించే ప్రదేశాన్ని ఆవు పేడతో అలంకరిస్తారు. ఇక్కడ బ్రహ్మపీఠాన్ని ఏర్పాటుచేస్తారు. ఆ తరువాత మంట ద్వారా బ్రహ్మ, గరుడ, శేష, సుదర్శన, వక్రతుండ, సోమ, శంత, ఇంద్ర, ఇసాన, జయ అనే దేవతలను ఆహ్వానిస్తారు.

ఆ తరువాత భూమాతను ప్రార్థిస్తూ పాలికలను మట్టితో నింపుతారు. చంద్రుడిని ప్రార్థిస్తూ అందులో విత్తనాలు చల్లి నీరు పోస్తారు. ఈ పాలికలకు నూతన వస్త్రాన్ని అలంకరించి పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం సోమరాజ మంత్రం, వరుణ మంత్రం, విష్ణుసూక్తం పఠిస్తారు. ప్రతిరోజూ ఈ పాలికల్లో



కొద్దిగా నీరు పోస్తారు. ఈ మొత్తం కార్యక్రమం వేదమంత్రోచ్చారణ, మంగళవాయిద్యాల నడుమ సాగుతుంది.

ఈ కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర రెడ్డి, ఈవో ఎవి.ధర్మారెడ్డి, జెఇఓ వీరబ్రహ్మం, సివిఎస్వో నరసింహ కిషోర్, శ్రీవారి ఆలయ డెప్యూటీ ఈవో లోకనాథం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆయురారోగ్యాలతో తిరిగి రావాలి

- జగన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయి
- తిరుపతిలో చంద్రబాబు కోసం మృత్యుంజయ హోమం

తిరుపతి, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : మచ్చలేని నేత, కడిగిన ముత్యముల జైలు నుండి ఆయురారోగ్యాలతో తిరిగి రావాలని టిడిపి శ్రేణులు ఆకాంక్షించారు. తిరుపతి పాత మున్సిపల్ కార్యాలయం ముందు చంద్రబాబుకు తోడుగా మేము సైతం కార్యక్రమంలో భాగంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి,11 క్లస్టర్ ఇంచార్జ్ పుష్పవతి యాదవ్ ఆధ్వర్యంలో వేద పండితులు మృత్యుంజయ హోమం నిర్వహించారు. ఈ హోమములో పుష్పావతి యాదవ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యే సుగుణమ్మ, పార్లమెంట్ అధ్యక్షుడు నరసింహ యాదవ్, పార్టీ నాయకులు పాల్గొన్నారు. నరసింహ యాదవ్, సుగుణమ్మ లు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అక్రమ కేసులు బనాయించి తమ అధినేత చంద్రబాబును అరెస్టు చేయడం దుర్మార్గపు చర్య అని చెప్పారు. చంద్రబాబు నిర్దోషిని దేశమంతా చెబుతున్న వైసీపీ నాయకులకు మాత్రం దోషుల కనబడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శి పుష్పావతి యాదవ్ మాట్లాడుతూ జగన్ రెడ్డి ప్రభుత్వానికి రోజులు దగ్గరపడ్డాయని, 2024 ఎన్నికలలో టిడిపి అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. వైసిపి ప్రభుత్వం పట్ల రాష్ట్రంలోని ప్రజలంతా తీవ్ర అసహనముతో ఉన్నారని, దౌర్జన్యాలు, దోపిడీలు, భూకబ్జాలు పెరిగిపోయాయి అన్నారు. తమ అధినేత చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు వస్తారని, అవినీతి వైసీపీ పాలనకు వచ్చే ఎన్నికలలో ప్రజలంతా బుద్ధి చెప్పడం ఖాయమన్నారు.రాష్ట్ర అభివృద్ధి కోసం చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి కావాలని రాష్ట్రంలోని ప్రజలంతా ఎదురుచూస్తున్నారని చెప్పారు. మృత్యుంజయ హోమం అనంతరం పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రసాదాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మబ్బు దేవ నారాయణ రెడ్డి, ఊకా విజయ కుమార్, సూరా సుధాకర్ రెడ్డి, ఆర్ సి. మునికృష్ణ, దంపూరి భాస్కర్ యాదవ్, పులిగోరు మురళీకృష్ణారెడ్డి,



సింగంశెట్టి సుబ్బరామయ్య,బుల్లెట్ రమణ, వట్టికుంట చినబాబు,నైనార్ మహేష్ యాదవ్, ఆర్ పి శ్రీనివాసులు, రుద్రకోటి సదాశివం కరాటే చంద్ర,ఊట్ల సురేంద్ర నాయుడు, సందీప్, రాజ్ కుమార్, జగ్గయ్య, రవి, హేమ, రేవతి, సూర్య కుమారి, వసంతమ్మ, జాహ్నవి రాధిక మంజుల, శాంతమ్మ, భారతిలు పాల్గొన్నారు. జనసేన సంఘీభావం : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడుకు త్వరగా విడుదల కావాలని కోరుతూ చేపట్టిన మృత్యుంజయ హోమం కార్యక్రమానికి జనసేన పార్టీ నాయకులు సంఘీభావం తెలిపారు. సంఘీభావం తెలిపిన జనసేన పార్టీ నియోజక వర్గ ఇన్చార్జి కిరణ్ రాయల్ జిల్లా ఉపాధ్యక్షులు మధుబాబు, నగర అధ్యక్షు డు రాజారెడ్డి,సుభాషినిలు ఉన్నారు.

## పర్యావరణహిత వినాయకుడిని పూజిద్దాం

- కమిషనర్ హరిత ఐఏఎస్



తిరుపతి, సెప్టెంబర్ 17, మనం న్యూస్: వినాయక చవితి వేడుకల్లో పర్యావరణహిత వినాయకుడిని పూజించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని నగరపాలక సంస్థ కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ అన్నారు. శ్రీ వరసిద్ధి వినాయక నిమజ్జన కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన పార్వతి పుత్ర పర్యావరణ మిత్ర అనే కార్యక్రమంలో కమిషనర్ పాల్గొన్నారు. బంకమట్టి చిన్నారులు చేసిన వినాయక విగ్రహాలను పరిశీలించి, పిల్లలకు బహుమతులు, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికితీసేందుకు ఇటువంటి పోటీలు ఎంతో ఉపకరిస్తాయని అన్నారు. అంటే కాకుండా పర్యావరణ పరిరక్షణ పట్ల విద్యార్థులకు అవగాహన పెరుగుతుందనీ అన్నారు. ప్రజందరు పర్యావరణ పరిరక్షణకు సహకరిస్తూ మట్టితో చేసిన వినాయక విగ్రహాలకు పూజలు చేయాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసిన విగ్రహాలు వినియోగించరాదని అన్నారు. ప్రతి ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న వినాయక మండపాల్లో భక్తి భావంతో నిర్వహణ ఏర్పాట్లు వుండాలని, నిబంధనలు అనుసరించి అనుమతులు పొందాలని, ముఖ్యంగా నిమజ్జనం నిర్వహించే రోజులలో నిమజ్జన కమిటీకి, పోలీసులకు సహకరించాలన్నారు. అందరూ ఐక్యమత్యంతో వినాయక వేడుకలను ఘనంగా నిర్వహించుకావాలని కమిషనర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వినాయక నిమజ్జనం కమిటి కన్వీనర్ సామంచి శ్రీనివాస్, సభ్యులు భానుప్రకాష్ రెడ్డి, గుండాల గోపీనాథ్ రెడ్డి, బి అండ్ సేవ్ మధు, వెంకటేష్, కరాటే శ్రీనివాస్, ఆనంద్, నవీన్, గోపి ప్రసాద్, వాసు తదితరులు పాల్గొన్నారు.

## తుమ్మలగుంటలో.. కొలువుదీరిన నెమలి ఈకల వినాయకుడు

- 30 అడుగులు ఎత్తు.. 15 అడుగుల వెడల్పు..
- విగ్రహ తయారీలో 50 వేల నెమలి ఈకల వినియోగం
- 25 రోజుల పాటు శ్రమించిన హైదరాబాద్ సినిమా ఆర్ట్ డైరెక్షన్ కార్మికులు



తిరుపతి రూరల్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంటలో ప్రత్యేక ఆకర్షణగా రూపొందిన నెమలి ఈకల వినాయకడు కొలువుదీరాడు. పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వ విప్, చంద్రగిరి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో తుమ్మలగుంట బాల వినాయక కమిటీ వినూత్న రీతిలో వినాయక విగ్రహాన్ని ఆవిష్కరించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ క్రమంలో వినాయక చవితి సందర్భంగా హైదరాబాద్ కు చెందిన సినిమా ఆర్ట్ డైరెక్షన్ సభ్యులు 50 మంది 25 రోజుల పాటు శ్రమించారు. ఈ విగ్రహ తయారీలో 50 వేల నెమలి ఈకలను వినియోగించినట్టు బాల వినయక కమిటీ తెలిపింది. సోమవారం ఉదయం 10 గంటలకు వినాయక చవితి ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలియజేశారు. అందరూ విచ్చేసి స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. 7 రోజుల పాటు వినాయకుని వేడుకలు ఘనంగా నిర్వహించబడునని తెలిపారు. గత పది సంవత్సరాలుగా పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా.. ప్రత్యేక ఆకర్షణతో తుమ్మలగుంటలో వినాయకున్ని కొలువుదీర్చడం ఆనవాయితీగా వస్తోంది.

## పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

పాకాల, సెప్టెంబర్ 17, మనం న్యూస్: పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చెన్నయ్ శంకర నేత్రాలయ ఆసుపత్రి వైద్య బృందం వారు, మిషన్ ఫర్ విజన్ ట్రస్ట్ సహాయ సహకారాలతో ఆదివారం ఉచితంగా కంటి పరీక్షలు చేశారు. పాకాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో జరిగిన ఈ శిబిరానికి కంటి సమస్యలు ఎదుర్కుంటున్న వారు 65 మంది హాజరయ్యారు. వీరిలో 14 మందికి ఆపరేషన్లు చేయాలని వైద్య బృందం నిర్ధారించింది. వీరిని మంగళవారం మధ్యాహ్నం చెన్నయ్ శంకర్ నేత్రాలయానికి తీసుకెళ్ళి ఉచితంగా వైద్య సేవలతో పాటు భోజనము, వసతి కల్పించి ఆపరేషన్లు చేయనున్నారు. అనంతరం వీరిని తిరిగి పాకాలకు తీసుకురానున్నారు. ఈ కార్యక్రమంలో పాకాల ప్లాటినం లయన్స్ క్లబ్ అధ్యక్షుడు మారసాని విజయబాబు, కార్యదర్శి మదురాంతకం జగదీశ్వరి, కోశాధికారి మారసాని నాగేంద్ర, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ మచ్చా కృష్ణమూర్తి, జీయంటి మెంబర్ అర్ వి ప్రసాద్, డి సి కెఎస్ మస్తాన్, డి సి జి. రామయ్య, లయన్ ప్రతినిధులు జయరాం నాయుడు, కుప్పస్వామి నాయుడు, దొరస్వామి నాయుడు, తులసీ రామన్, జి వి ప్రసాద్, పోతుగుంట అనీల్ కుమార్, మారసాని మహేష్, అశ్వినీ తదితరులు పాల్గొన్నారు. స్థానిక ప్రభత్వ బాలుర జూనియర్ కళాశాల విద్యార్థులు, అలాగే ఉన్నత పాఠశాల విద్యార్థులు శిబిరానికి వైద్య సేవలు కోసం వచ్చిన వారికి సహాయ సహకారాలు అందించారు.

పుడమి అధరంపై చిరునవ్వు చూడాలి

ఆశల చెట్టు కొమ్మలు విరిగి కూలుతుంటే...

సమస్యల వలయం విలయంలా
మారిపోతుంటే...

రక్తసిక్త డేగలు రెక్కలు విప్పి రక్కుతుంటే...

గాయాలతో కుసుమాల్లా రాలిపోతుంటే...

రాజీపడే నిరాశజీవులే అడుగడుగునా
కనిపిస్తుంటే...

చిన్న పడవలపై సముద్రమలో కలియ
తిరుగుతూ ఎండిన దొక్కతో చేపలు పట్టి
గుత్తేదారులు ఇచ్చే అరకొర పైకంతో జీవితాలు
సాగిస్తుంటే...

సమాజపు సన్మార్గమే అక్షరపు బాధ్యత అని
గుర్తు చేస్తుంటే...

గుండెల్లో నిండిన ఎరటిఆవేదన సిరాను

అక్షర రూపం దాల్చి పుడమి అధరంపై
చిరునవ్వు చూడాలి



మంజుల పత్తిపాటి
(కవయిత్రి)
చరవాణి
9347042218

# నిజమవుతోన్న పశ్చిమ కర్నూలు ప్రజల కల

- ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్
- ఈ నెల 19న ముఖ్యమంత్రి చేతుల మీదుగా 77 చెరువులకు నీరు నింపే కార్యక్రమ ప్రారంభోత్సవం
- డోన్‌లో హెలిప్యాడ్, బహిరంగ సభ ప్రాంగణాలను పరిశీలించిన మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్

డోన్, సెప్టెంబర్, 17, మనం న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఉమ్మడి కర్నూలు జిల్లా పడమర చెరువులకు మోక్షం కలిగించిందని ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ వెల్లడించారు. వచ్చే మంగళవారం హంద్రినివా సుజల స్రవంతి నుంచి ఎత్తిపోతల ప్రాజెక్టు ద్వారా 77 చెరువులకు నీరు నింపే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించనున్నట్లు మంత్రి బుగ్గన స్పష్టం చేశారు. పత్తికొండ, డోన్, ఆలూరు, పాణ్యం వంటి నాలుగు నియోజకవర్గాల పరిధిలోని 57 గ్రామాల ప్రజలకు ఈ చెరువుల ద్వారా తాగునీరు, సాగునీరు పుష్కలంగా దొరుకుతాయన్నారు. చెరువులను గొలుసుకట్టు విధానంలో కృష్ణా జలాలతో నింపి తాగు, సాగునీరు అందించేలా పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఒక చెరువు నుంచి మరో చెరువుకు కాలువలు, పైప్ లైన్ల నుంచి పంట పొలాలకు నీరందించేలా నిర్మాణం పూర్తి చేసినట్లు తెలిపారు. డోన్ నియోజకవర్గంలో తొలిసారిగా ముఖ్యమంత్రి పర్యటిస్తోన్న నేపథ్యంలో ఏర్పాట్లలో లోటు లేకుండా మంత్రి బుగ్గన అధికార యంత్రాంగంతో ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నారు. కృష్ణగిరి మండలం లక్కసాగరం, ఆలంకొండ పంప్ స్టేషన్ నుంచి నీటి



ని చెరువులకు నింపిన అనంతరం డోన్ పట్టణంలో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు వచ్చే హెలిప్యాడ్ స్థలం దగ్గర జరుగుతున్న పనులను మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ పరిశీలించారు.హెలిప్యాడ్ నుండి వేదిక స్థలం వరకు సీఎం వచ్చే సమయంలో ఏ చిన్న ఆటంకం జరగకుండా పటిష్ట పోలీస్ బందోబస్తుకి చర్యలు తీసుకోవాలని నంద్యాల జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డిని ఆదేశించారు. మొబైల్ టాయ్లెట్స్, త్రాగునీటి సరఫరా, భారీగా జనం వచ్చే అవకాశం ఉన్నందున బ్యారికేడ్ల ఏర్పాటు తదితర అంశాలపై జిల్లా యంత్రాంగానికి మార్గనిర్దేశం చేశారు. డబుల్ బ్యారికేడింగ్ వేయించి. ప్రజలకు ఇబ్బంది కలగకుండా భద్ర తకు ఏ ఢోకా లేకుండా చూడాలన్నారు.అనంతరం డోన్‌లోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మండలాల వారీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సమీక్ష నిర్వహిం చారు. జనసమీకరణ, రవాణ ఏర్పాట్లపై తగు ఆదేశాలిచ్చారు. అనంతరం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్‌లతో కలిసి డోన్‌లోని 100 పడకల ఆస్పత్రి పనుల పురోగతిని పరిశీలించారు. తుదిదశకు చేరిన ఆసుపత్రి పనులను త్వరలోనే పూర్తి చేయడానికి మంత్రి బుగ్గన ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మీట్ కార్పొరేషన్ ఛైర్మన్ శ్రీరాములు, నంద్యాల జిల్లా కలెక్టర్ మనజీర్ సామూన్, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, ఎస్పీ రఘువీర్ రెడ్డి, ఆర్డీవో వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వాల్మీకిపురం ప్రభుత్వ ఆస్పత్రిలో అమానుషం

- డాక్టర్లు వైద్యం అందించలేదని టీబీ రోగి మనస్థాపం
- ఆసుపత్రిలోనే గొంతు కోసుకుని ఆత్మహత్యాయత్నం
- విషమించిన బాధితుని పరిస్థితి

మదనపల్లి క్రైమ్, సెప్టెంబరు 17, మనం న్యూస్ : వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రిలో వైద్యం అందించలేదని టీబీ రోగి డాక్టర్లు వైద్య సిబ్బందిపై కోపంతో అక్కడే గొంతు కోసుకొని ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ ఘటన తీవ్ర కలకలం రేపింది. ఇందుకు సంబంధించి బాధితుని కుటుంబీకులు ఆసుపత్రి అవుట్ పోస్ట్ పోలీసుల కథనం మేరకు వివరాలు.. అన్నమయ్య జిల్లా పీలేరు నియోజకవర్గంలోని వాల్మీకిపురం రామారావు కాలనీకి చెందిన రమేష్ బాబు (60) క్షయ వ్యాధితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాడు. ఈ క్రమంలో వ్యాధి తీవ్రత అధికం కావడంతో చికిత్స నిమిత్తం ఆదివారం సాయంత్రం వాల్మీకిపురం ప్రభుత్వాసుపత్రికి వెళ్ళాడు. ఆస్పత్రిలోని వైద్య సిబ్బంది రోగికి వైద్యం అందించకపోగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో మనస్థాపం చెందాడు. వైద్య సిబ్బంది చికిత్సలు చేయలేదని మనస్థాపం చెంది బ్లేడుతో గొంతు కోసుకుని ఆసుపత్రిలోని ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు 108 కు సమాచారం ఇవ్వడంతో వారు వెంటనే స్పందించి బాధితుడిని చికిత్స నిమిత్తం హుటాహుటిన మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రి అత్యవసర విభాగం వైద్యులు అతనికి మెరుగైన వైద్యం అందించినా పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం వెంటనే తిరుపతి రుయాకు వెళ్లాలని డాక్టర్లు రెఫర్ చేశారు. అవుట్ పోస్ట్ పోలీసుల సమాచారంతో వాల్మీకిపురం పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# మీకు మిగిలింది 100 రోజులే!

హైదరాబాద్,సెప్టెంబర్ 17 (మనం న్యూస్): తెలంగాణలో బీఆర్‌ఎస్‌కు బీజేపీ, ఎంఐఎం సహా ఎవరు మద్దతుగా వచ్చినా సరే వంద రోజుల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం దిగిపోవడం ఖాయమని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ కేవలం బీఆర్ఎస్తోనే కొట్లాడటం లేదని.. బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎంలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తోందని చెప్పారు. ఈ మూడు పార్టీలు కలిసే పనిచేస్తున్నాయని.. కాంగ్రెస్ను అడ్డుకునేందుకు కుట్ర చేస్తున్నాయని ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా తుక్కుగూడలో ఆదివారం సాయంత్రం జరిగిన 'కాంగ్రెస్ విజయభేరి'సభలో రాహుల్ గాంధీ ప్రసంగించారు. అటు కేంద్రంలోని బీజేపీ, మోదీ ప్రభుత్వ విధానాలతోపాటు రాష్ట్రంలో కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ పాలనపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. దేశంలో బీజేపీ విస్తరింపజేస్తున్న హింసను, విద్వేషాన్ని అడ్డుకుని ప్రేమను పంచేందుకు తాము 'విద్వేషపు మార్కెట్లో ప్రేమ దుకాణం' తెరిచామని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది తామేనని.. ఆ వెంటనే ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించారు. విజయభేరి సభలో రాహుల్ గాంధీ ప్రసంగం ఆయన మాటల్లోనే.. బీఆర్ఎస్ అంటే బీజేపీ రిష్తేదార్ (బంధువుల) సమితి. పార్లమెంటులో బీజేపీకి అవసరమైన ప్రతీ సందర్భంలో బీఆర్ఎస్ మద్దతు పలకడం నా కళ్లతో చూశాను. కిసాన్ బిల్లులు, రాష్ట్రపతి, ఉప రాష్ట్రపతి ఎన్నికలు, జీఎస్టీ తదితరాలపై నరేంద్ర మోదీ ఒక్క సైగతోనే బీఆర్ఎస్ మద్దతు పలికింది. ఈ రోజు తుక్కుగూడ బహిరంగ సభ జరుపుతుంటే ఆ మూడు పార్టీలు ఒకేసారి సభలు నిర్వహించి కాంగ్రెస్‌కు అంతరాయం కలిగించాలనుకున్నారు. కానీ తెలంగాణలో కాంగ్రెస్ బలంగా ఉండటం వల్ల మా బహిరంగ సభ విజయవంతమైంది. రాజకీయాల్లో ఎవరితో కొట్లాడుతున్నామో, మనకు వ్యతిరేకంగా నిలిచే శక్తులేంటో పూర్తి అవగాహనతో ఉండాలి.

### కేసీఆర్‌పై కేసులు పెట్టడం లేదేం?

కాంగ్రెస్‌ను అడ్డుకునేందుకు కొత్త మార్గాల కోసం బీఆర్ఎస్, బీజేపీ, ఎంఐఎం మూడు పార్టీలు పరస్పరం ఫోన్లు చేసుకుంటాయి. మేం ఎక్కడ బీజేపీతో కొట్లాడుతామో ఆయా రాష్ట్రాలకు ఎంఐఎం వచ్చి అంతరాయం కలిగిస్తుంది. ఈ మూడు పార్టీలు భాగస్వాములుగా మారి ప్రజలకు నష్టం చేస్తున్నాయి. ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను అడ్డు పెట్టుకుని ప్రతిపక్ష నేతలపై కేసులు నమోదు చేస్తు న్న మోదీ ప్రభుత్వం.. అవినీతిలో అన్ని రికార్డులు బద్దలుకొట్టిన కేసీఆర్కు వ్యతిరేకంగా ఒక్క కేసూ పెట్టడం లేదేం? ఎంఐఎం నేతలపైనా ఎలాంటి కేసులు పెట్టడం లేదేం? కేవలం విపక్షాలపైనే దాడులు ఎందుకు జరుగుతున్నాయి? కేసీఆర్ను, ఎంఐఎంను తనవారిగా భావిస్తున్నందునే ప్రధాని మోదీ వారిపై ఎలాంటి కేసులు నమోదు చేయడం లేదు.

### ఒక్క కుటుంబం కోసం ఇవ్వలేదు

కేసీఆర్ లాభం కోసం, ఒక్క కుటుంబం కోసం మేం తెలంగాణ రాష్ట్రాన్ని ఇవ్వలేదు. పేదలు, రైతులు, మహిళలు, కూలీల కోసం తెలంగాణ ఇచ్చాం. కానీ ఇక్కడ అన్ని ప్రయోజనాలు సీఎం కుటుంబానికే అందుతున్నాయి. కానీ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజల గురించి ఆలోచిస్తుంది. ఎన్ని అవాంతరాలు వచ్చినా ఇచ్చిన మాటకు కట్టుబడి సోనియా తెలంగాణ ఇచ్చారు. ఇటీవలే పొరుగు రాష్ట్రం కర్ణాటకలో ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నెరవేర్చింది. తెలంగాణలో ఇచ్చిన ఆరు హామీలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే అమలు చేస్తాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

### తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నా కల: సోనియా

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని చూడటం తన కల అని, తెలంగాణలోని అన్ని వర్గాల కోసం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ చెప్పారు. కాంగ్రెస్‌కు ప్రజలంతా మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం తుక్కుగూడ విజయభేరి సభలో సోనియాగాంధీ మాట్లాడారు. కాంగ్రెస్ గ్యారంటీల్లో ఒకటైన 'మహాలక్ష్మి' పథకాన్ని ప్రకటించిన ఆమె.. కొన్ని నిమిషాల్లోనే తన ప్రసంగాన్ని ముగించారు. 'నా సహచర నేతలతో కలిసి తెలంగాణ వంటి గొప్ప రాష్ట్రానికి జన్మనివ్వడం ఎంతో సంతోషంగా ఉంది.

ఈ రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్లడం ఇప్పుడు మా విధి. ఈ చారిత్రక దినోత్సవ సందర్భంలో మీతో ఉన్నందుకు ఎంతో సంతోషిస్తున్నాను. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు ఆరు గ్యారంటీలు ఇస్తున్నాం. అందులో 'మహాలక్ష్మి' పథకం మొదటిది. తెలంగాణ సోదరీమణులకు సాధికారత కల్పించే ఈ ప్రకటన చేస్తున్నందుకు ఎంతో సంతోషిస్తున్నా. 'మహాలక్ష్మి' పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెలా రూ.2,500 ఆర్థిక సాయం అందిస్తాం, రూ.500కే వంట గ్యాస్ సిలిండర్లు ఇవ్వబోతున్నాం. మహిళలకు ఆర్టీసీ బస్సులలో రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తాం'' అని సోనియా హామీ ఇచ్చారు. తెలంగాణ సోదర సోదరీమణులారా అంటూ ప్రసంగం ప్రారంభించిన సోనియా.. 'జై హింద్.. జై తెలంగాణ' నినాదంతో ముగించారు.

### ప్రజల సొమ్మంతా కేసీఆర్ కుటుంబం చేతిలోకి..

దేశంలో అదానీ లబ్దికోసం మోదీ ప్రభుత్వం పనిచేస్తోంది. ఈ విషయాన్ని లోకసభలో మాట్లాడినందుకు నా పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేశారు. ఇక్కడ సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వ సొమ్మును తన కుటుంబానికి కట్టబెడుతున్నారు. కేసీఆర్ తన మద్దతుదారు కాబట్టే ఇక్కడ జరుగుతున్న అవినీతిపై మోదీ విచారణ జరిపించడం లేదు. కేసీఆర్ ప్రభుత్వం ఏళ్లుగా ప్రజల సొమ్మును దోపిడీ చేస్తోంది.

కాళేశ్వరంలో రూ.లక్ష కోట్ల దోపిడీ జరిగింది. ధరణి పోర్టల్ తెచ్చి ప్రజలు, దళితుల భూములు లాక్కున్నారు. రైతుబంధుతో పెద్ద రైతులకే లాభం జరుగుతోంది. పేదలకు ఇళ్లు నిర్మించలేదు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ పేపర్లను లీక్ చేశారు, 2 లక్షల ఉద్యోగ ఖాళీల భర్తీ ఊసే లేదు. ఇవన్నీ ప్రజల సొమ్మును దోపిడీ చేసేందుకు కేసీఆర్ ప్రభుత్వం ఎంచుకున్న మార్గాలు. మేం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల సొమ్మును వాపస్ చేస్తాం.

### కాంగ్రెస్ ప్రకటించిన ఆరు వాగ్దానాలివే..

1. మహాలక్ష్మి పథకం.. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రతీ నెలా రూ.2,500
పేద మహిళలకు కేవలం రూ.500కే వంట గ్యాస్ సిలిండర్
ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం.
2. రైతు భరోసా.. ప్రతిఏటా రైతులతో సహా కౌలు రైతుకు రూ.15 వేలు
వ్యవసాయ కూలీలు, భూమిలేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు
వరికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్
3. ఇందిరమ్మ ఇళ్ల పథకం.. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ఇల్లు లేని వారికి ఇంటి స్థలంతో పాటు నిర్మాణానికి రూ.5 లక్షలు
తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం
4. గృహజ్యోతి పథకం.. గృహజ్యోతి పథకం కింద పేదల ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్
5. చేయూత పథకం.. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రూ.10 లక్షల ఆరోగ్య బీమా
చేయూత కింద నెలకు రూ.4 వేల పింఛన్
6. యువ వికాసం.. యువ వికాసం కింద కళాశాల విద్యార్థుల కోచింగ్ ఫీజు కోసం రూ.5 లక్షల వరకు సాయం.

# తెలంగాణ ప్రజల పోరాటం ఫలించింది



- నీళ్లు, నిధులు, నియామకాల ప్రాతిపదికన ఏర్పాటైన ప్రత్యేక రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామన్న హామీ నెరవేర్చకుండా ప్రజల్ని పాలకులు మోసం చేశారు : సీడబ్ల్యూసీ
- ముగిసిన సీడబ్ల్యూసీ సమావేశాలు
- తెలంగాణ ప్రజలకు నేతల కీలక విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (మనం న్యూస్): సీడబ్ల్యూసీ సమావేశాల ముగింపు వేళ తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కీలక విజ్ఞప్తి చేసింది. తెలంగాణలో చరిత్ర సృష్టించేందుకు కాంగ్రెస్ సిద్ధంగా ఉందని.. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరింది. 2014లో తెలంగాణ ఆవిర్భావంతో తెలంగాణ ప్రజల పోరాటం ఫలించిందన్న సీడబ్ల్యూసీ.. నీళ్లు, నిధులు, నియామకాల ప్రాతిపదికన ఏర్పాటైన ప్రత్యేక రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మారుస్తామన్న హామీని నెరవేర్చకుండా ప్రజల్ని పాలకులు మోసం చేశారని మండిపడింది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటులో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించడాన్ని సీడబ్ల్యూసీ సగర్వంగా గుర్తు చేసుకుంది. యూపీఏ ఛైర్పర్సన్ సోనియా గాంధీ, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రజల ఆకాంక్షలను గుర్తించి తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని ఈ తీర్మానంలో ప్రస్తావించింది. ఇప్పటికే తొమ్మిదేళ్లు గడుస్తున్నా బంగారు తెలంగాణగా మారుస్తామన్న వాగ్దానాన్ని నెరవేర్చకుండా కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల్ని మోసం చేశాయని మండిపడింది. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేయాలని తెలంగాణ ప్రజలకు విజ్ఞప్తి చేసింది. బంగారు తెలంగాణ కలను ప్రజ్వలింపజేసి.. ప్రజలకు మంచి భవిష్యత్తును అందించాల్సిన సమయం ఇదేనని తీర్మానంలో పేర్కొంది. మరోవైపు, రెండు రోజుల పాటు హైదరాబాద్లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశాలు ముగిశాయి.

సీఎం కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యులు రాష్ట్రంలో కుటుంబ పాలన సాగిస్తూ ప్రజల వాణిని వినడంలేదని.. బంగారు భవిష్యత్తు ఇస్తామని వాగ్దానం చేసి రాష్ట్రాన్ని గతంలో నిజాం పాలన వైపు లాక్కెళ్తున్నారని ఆక్షేపించింది. ధరణి పోర్టల్ నాటి ప్రధాని ఇందిరాగాంధీ కాలం నాటి భూమి హక్కులను తొలగిస్తోందని.. మరీ ముఖ్యంగా ఆదివాసీలు, మైనార్టీలు, దళితులు, ఓబీసీలకు అన్యాయం జరుగుతోందని ఆరోపించింది. కాళేశ్వరం వంటి నీటిపారుదల ప్రాజెక్టులు బీఆర్ఎస్కు అనుయాయులైన కాంట్రాక్టర్లకు ఆదాయ వనరులుగా మారాయని ఆరోపించింది. కేంద్రంలోని మోదీ సర్కార్ ప్రభుత్వ రంగ సంస్థలను ఇష్టారీతిన ప్రయివేటీకరించడం ద్వారా ఎన్నో ఆశలు కలిగిన, కష్టపడే స్వభావం కలిగిన యువతకు అవకాశాలు తగ్గుతున్నాయని పేర్కొంది. అలాగే, రాష్ట్ర ప్రభుత్వం పాఠశాలలు, విద్యా సంస్థలు, ఆస్పత్రుల ప్రైవేటీకరణతో ప్రజలకు ఆ సేవలు అందుబాటు ధరలో లేకుండా పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో చరిత్ర లిఖించేందుకు సిద్ధంగా ఉందన్న సీడబ్ల్యూసీ.. తెలంగాణ ప్రజల కోసం ఆరు హామీలను ప్రకటించనున్నట్టు తెలిపింది.

ఎన్నికల సమరానికి తాము సిద్ధమేనని కాంగ్రెస్ ప్రకటించింది. త్వరలో ఐదు రాష్ట్రాల్లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు నిర్ణయాత్మకమైన తీర్పు ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేసింది. ఈ మేరకు హైదరాబాద్లో జరుగుతున్న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ రెండో రోజు సమావేశాల్లో మరో తీర్మానాన్ని ఆమోదించింది. 2024 లోక్సభ ఎన్నికలకు తమ పార్టీ సన్నద్ధతను వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ.. దేశ ప్రజలు మార్పును కోరుకొంటున్నారని పేర్కొంది. తెలంగాణ, ఛత్తీస్గఢ్, మధ్యప్రదేశ్, మిజోరం, రాజస్థాన్ రాష్ట్రాల్లో ప్రజలు నిర్ణయాత్మక తీర్పు ఇస్తారని విశ్వాసం వ్యక్తం చేసింది.

ఎన్నికల యుద్ధానికి కాంగ్రెస్ పార్టీ పూర్తి సిద్ధంగా ఉందని.. దేశ ప్రజలు మార్పును కోరుకుంటున్నారని విశ్వసిస్తున్నట్టు తీర్మానంలో పేర్కొంది. శాంతిభద్రతలు, స్వేచ్ఛ, సామాజిక, ఆర్థిక న్యాయం, సమానత్వం వంటి ప్రజల కోరికలను నెరవేరుస్తామని తెలిపింది. హైదరాబాద్ తాజ్‌కృష్ణ హోటల్లో శనివారం జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలో మహిళాబిల్లు, జన, కులగణన, నిత్యావసర ధరల పెరుగుదల, నిరుద్యోగం, మణిపుర్లో హింస, తదితర 14 కీలక అంశాలపై చర్చించి తీర్మానాలు చేసిన విషయం తెలిసిందే.



# మోదీ, కేసీఆర్ ఇద్దరూ ఒక్కటే!



- అంతర్గతంగా వారు కలిసిపోయారు.. బయటికి మాత్రం విమర్శలు: ఖర్గే
- మేం ఓట్ల కోసం తెలంగాణ ఇవ్వలేదు.. ఇక్కడి ప్రజల ఆకాంక్షను అర్థం చేసుకుని ఇచ్చాం
- వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్‌ను అధికారంలోకి తెద్దామని పిలుపు
- రైతు భరోసా ప్రకటన చేసిన ఖర్గే

హైదరాబాద్, సెప్టెంబర్ 17 (మనం న్యూస్): ప్రధానమంత్రి మోదీ, సీఎం కేసీఆర్ బయటకు వేర్వేరుగా ఉన్నట్లు కనిపించినా, అంతర్గతంగా ఇద్దరూ ఒక్కటే అని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ పార్టీ బీజేపీకి బీ-టీమ్ అని వ్యాఖ్యానించారు. ఓట్ల కోసం కేసీఆర్, మోదీ ఎన్నో అబద్ధాలు చెబుతారని, రానున్న ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు తెలివిగా ప్రవర్తించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ను అధికారంలోకి తెచ్చేందుకు రేవంత్రెడ్డి నాయకత్వంలో పార్టీ నాయకులంతా కృషి చేస్తున్నారని, కార్యకర్తలు సైతం శ్రమటోడ్చి పనిచేయాలని పిలుపునిచ్చారు. తుక్కుగూడలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన విజయభేరి బహిరంగ సభలో ఖర్గే మాట్లాడారు. తెలంగాణకు స్వాతంత్ర్యం ఇచ్చింది... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా చేసింది కాంగ్రెస్ పార్టీ అని అన్నారు.

### మేం మాట ఇస్తే చేసి చూపుతాం

కాంగ్రెస్ వాగ్దానం ఇస్తే.. దాన్ని తప్పక నెర వేరుస్తుందని, ఉపాధి హామీ పథకం, ఆహార భద్రత చట్టం ఇలా ఎన్నింటినో పార్టీ తెచ్చిందని ఖర్గే చెప్పారు. 'కొందరు ఏమీ చేయకుండానే వాళ్లే దేశానికి స్వాతంత్ర్యం తెచ్చినట్టు ఎంతో ప్రచారం చేసుకుంటూ ఉంటారు. కానీ, ఈ దేశంలో పేదలు, ఆదివాసీలు, ఎస్సీలు, పేద రైతుల కోసం కాంగ్రెస్ ఎన్నో పనులు చేసింది. సోనియా వాగ్దానం మేరకే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసి ఇచ్చారు.

ఓట్ల కోసం ప్రత్యేక తెలంగాణ ఇవ్వలేదు. తెలంగాణ ప్రజల ఆకాంక్షను, బాధను అర్థం చేసుకుని సోనియా గాంధీ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారు. ఇప్పుడు మీరు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారు. కానీ, ఈ రోజు మా కష్టం పదేళ్లు వృథాగా పోయింది. ఈ పదేళ్లలో మేం అనుకున్న రీతిలో ఇక్కడ అభివృద్ధి జరగలేదు' అని అన్నారు. సోనియాగాంధీ చెప్పింది చేస్తారని, కేసీఆర్ చెప్పింది చేయరని పేర్కొన్నారు.

### కేసీఆర్ అప్పులపాలు చేశారు

మిగులు బడ్జెట్‌తో ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ ఈ పదేళ్లలో దివాలా తీసే స్థితికి తెచ్చారని ఖర్గే మండిపడ్డారు. ఎస్సీ, ఎస్టీలకు భూమి ఇస్తామని హామీ ఇచ్చిన కేసీఆర్... బడ్జెట్ లేదంటూ చేతులెత్తేశారన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను ఓవైపు మోదీ అమ్ముతూ తన స్నేహితులను ధనవంతులను చేస్తున్నారని దుయ్యబట్టారు.

మరోవైపు కేసీఆర్ తెలంగాణలోని ప్రభుత్వరంగ సంస్థలను నష్టాల్లోకి నెట్టి వాటిని విక్రయించే ప్రయత్నం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఓట్ల కోసం అబద్ధాలతో మోసగించే మోదీ, కేసీఆర్ విషయంలో తెలంగాణ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యకర్తల ఉత్సాహం చూస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా వస్తుందన్న విశ్వాసం కలుగుతోందని ఖర్గే చెప్పారు.

### రైతు భరోసా ప్రకటించిన ఖర్గే

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు భరోసా పథకం కింద ఏటా రైతులకు, కౌలు రైతులకు ఒక్కో ఎకరాకు రూ.15 వేలు ఆర్థికసాయం ఇస్తామని ఖర్గే ప్రకటించారు. భూమిలేని రైతు కూలీలకు ప్రతి సంవత్సరం రూ.12,000 ఇచ్చి భరోసా ఇస్తామన్నారు. అదేవిధంగా వరికి కనీస మద్దతు ధరకు అదనంగా క్వింటాల్కు రూ.500 బోనస్ కూడా ఇస్తామని హామీ చెప్పారు.



# ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



- విశ్వకర్మ మహోత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు చర్యలు
- పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి





కర్నూలు, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : విశ్వకర్మ మెత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి విశ్వకర్మ మెత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ప్రత్యేక జీవోను అమలుపరిచారని పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాం భూపాబల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వ ర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని పురష్కరించుకుని శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పాణ్యం శాసనసభ్యులు కాట సాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్, నగర మేయర్ బివై రామయ్య, జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు, బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, వివిధ కార్పొరేషన్ల డైరె క్టర్లు పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించినారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మన గౌరవ ముఖ్యమంత్రి వర్యులు రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు న్యాయం చేసే వ్యక్తి అన్నారు, విశ్వకర్మ మెత్సవాలు రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర పండుగగా నిర్వ హించేందుకు ప్రత్యేక జీవోను నెంబర్24ను జారీ చేసి ఈరోజు ఈ కార్యక్రమం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. దేవతల రూపాలను ప్రజలకు తెలిపే వ్యక్తి అంటే అది విశ్వకర్మ అని చెప్పాలి. ఇప్పుడు ఉన్న ఆర్కిటెక్ అప్పటి విశ్వకర్మల వారి ద్వారానే మనకు వచ్చిందన్నారు. ఇలాంటివారిని ముందుకు తీసుకువెళ్లాలనే ఉద్దేశ్యంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా విశ్వకర్మ జయంతిని పండు గలా చేసినందుకు మనందరం గౌరవ ముఖ్యమంత్రి కి కతజ్ఞతలు తెలు పుకోవాలన్నారు. కర్నూలు శాసనసభ్యులు హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ విశ్వాన్ని సష్టించిన ఇంజనీయర్ విశ్వకర్మ, ఇలాంటి మహా వ్యక్తి జయం తిని సెప్టెంబర్ 17న విశ్వకర్మ మెత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నందుకు మన ముఖ్యమంత్రివర్యులకు మనము కతజ్ఞతలు తెలుపుకోవాలన్నారు. మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున తొలిసారిగా ఈ జయంతి నిర్వ హిం చుకుంటున్నామని ఆయన అన్నారు. నగర మేయర్ బివై రామయ్య మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశ్వబ్రా హ్మణులకు న్యాయం జరగాలని ఉద్దేశంతో విశ్వబ్రాహ్మణులను గుర్తించి విశ్వకర్మ జయంతి జరుపుకునేలా చేశాడు మన ముఖ్యమంత్రి, ఇప్పుడున్న ఆర్కిటెక్ అనేది గతంలో కుమ్మరి, కమ్మరి, ఆచార్యుల దగ్గర నుండి వచ్చిందని ప్రస్తుతం కంప్యూటర్ల ద్వారా ఈ ఆర్కిటెక్ను చూస్తున్నా మని ఆయన అన్నారు. ముఖ్యమంత్రివర్యులు రాష్ట్రంలో అనేక కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి డైరెక్టర్ల పదవులు కూడా ఇచ్చాడని మనకున్న 25 మంది మంత్రులలో 15 మంది వెనుకబడిన జాతులు బీసీ, ఎస్సీ, ఎస్టీ జాతుల వారికే కేటాయించిన ఏకైక ముఖ్యమంత్రిని ఆయన అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈరోజు విశ్వకర్మ జయంతిని జరుపుకుంటున్నామని ఇప్పటినుండి సెప్టెంబర్ 17వ తారీఖున విశ్వకర్మ జయంతి జరుపుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మెత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నామని అన్నారు. చేతి వత్తులు, సంప్రదాయ కళలతో జీవనం సాగిస్తున్న విశ్వకర్మలకు ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం విశ్వకర్మయోజనను సంప్రదాయ చేతి వత్తిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్రబోస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, మద్దయ్య, టికె నారాయణచారి, విజయాచారి, రవికుమార్ ఆచారి, తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక జీవోను అమలుపరిచారని పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో విరాట్ విశ్వకర్మ భగవాన్ జయంతిని పురష్కరించు కుని శ్రీ విరాట్ విశ్వకర్మ భగవాన్ చిత్రపటానికి పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, కర్నూలు శాసనసభ్యులు హాఫిజ్ ఖాన్, నగర మేయర్ బి వై రామయ్య, జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు, బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి నక్కల మిట్ట శ్రీనివాసులు, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించినారు. పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ ఎస్టీ, మైనార్టీలకు న్యాయం చేసే వ్యక్తి అన్నారు, విశ్వకర్మ మెత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్రపండుగగా నిర్వహించేందుకు ప్రత్యేక జీవోను నెంబర్24ను జారీ చేసి ఈరోజు ఈ కార్యక్రమం జరుపుకుంటున్నామని ఆయన అన్నారు. దేవతల రూపాలను ప్రజలకు తెలిపే వ్యక్తి అంటే అది విశ్వకర్మ అని చెప్పాలి. ఇప్పుడు ఉన్న ఆర్కిటెక్ అప్పటి విశ్వకర్మల వారి ద్వారానే మనకు వచ్చిందన్నారు. ఇలాంటివారిని ముందుకు తీసుకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా విశ్వకర్మ జయంతిని పండుగలా చేసినందుకు మనందరం గౌరవ ముఖ్యమంత్రికి కతజ్ఞతలు తెలుపుకోవాలన్నారు.కర్నూలు శాసన సభ్యులు హాఫీజ్ ఖాన్ మాట్లాడుతూ విశ్వాన్ని సష్టించిన ఇంజనీయర్ విశ్వకర్మ, ఇలాంటి మహా వ్యక్తి జయంతిని సెప్టెంబర్ 17న విశ్వకర్మ మెత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకున్నందుకు మన ముఖ్యమంత్రివర్యులకు మనము కతజ్ఞతలు తెలుపుకోవాలన్నారు. మన రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున తొలిసారిగా ఈ జయంతి నిర్వహించుకుంటున్నామని ఆయన అన్నారు. నగర మేయర్ బివై రామయ్య మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి విశ్వబ్రాహ్మణులకు న్యాయంజరగాలని ఉద్దేశం తో విశ్వబ్రాహ్మ ణులను గుర్తించి విశ్వకర్మ జయంతి జరుపుకునేలా చేశాడు మన ముఖ్య మంత్రి, ఇప్పుడున్న ఆర్కిటెక్ అనేది గతంలో కుమ్మరి, కమ్మరి, ఆచార్యుల దగ్గర నుండి వచ్చిందని ప్రస్తుతం కంప్యూటర్ల ద్వారా ఈ ఆర్కిటెక్ను చూస్తున్నామని ఆయన అన్నారు. ముఖ్యమంత్రివర్యులు రాష్ట్రంలో అనేక కులాలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసి డైరెక్టర్ల పదవులు కూడా ఇచ్చాడని మనకున్న 25 మంది మంత్రులలో 15 మంది వెనుకబడిన జాతులు బీసీ, ఎస్సీ, ఎస్టీ జాతుల వారికే కేటాయించిన ఏకైక ముఖ్య మంత్రిని ఆయన అన్నారు. జిల్లా రెవెన్యూ అధికారి కె.మధుసూదన్ రావు, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు ఈరోజు విశ్వకర్మ జయంతిని జరుపుకుంటున్నామని ఇప్పటి నుండి సెప్టెంబర్ 17వ తారీ ఖున విశ్వకర్మ జయంతి జరుపుకునేలా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది అన్నారు. బీసీ సంక్షేమ అధికారి వెంకటలక్ష్మమ్మ, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈరోజు శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి మెత్సవాన్ని ఈరోజు జరుపుకుంటున్నామని అన్నారు. చేతి వత్తులు, సంప్రదాయ కళలతో జీవనం సాగిస్తున్న విశ్వకర్మలకు ఆర్థిక సహాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం విశ్వకర్మయోజనను సంప్రదాయ చేతి వత్తిదారులంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుభాష్ చంద్ర బోస్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, వివిధ కుల సంఘాలు, ప్రజా సంఘాల నాయకులు, మద్దయ్య, టికె నారాయణ చారి, విజయాచారి, రవికుమార్ ఆచారి, పాల్గొన్నారు.

## నగర పరిశుభ్రత అందరీ బాధ్యత

- మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ భార్గవ్ తేజ
- నగరంలో స్వచ్ఛత హీ సేవా ర్యాలీలు



కర్నూలు, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : నగర పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని నగర మేయర్ బి.వై. రామయ్య, కమిషనర్ ఏ. భార్గవ్ తేజ అన్నారు. మహాత్మా గాంధీ జయంతి పురస్కరించు కుని చెత్త రహిత దేశంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'స్వచ్చాత హీ సేవా' కార్యక్రమంలో భాగంగా ఆదివారం నగర పాలక సంస్థ అధ్వర్యంలో కొండారెడ్డి బురుజు, వినాయక ఘాట్ ప్రాంతాల్లో ర్యాలీలు నిర్వహించారు. కొండారెడ్డి బురుజు వద్దనున్న గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. మేయర్, ఎమ్మెల్యే కొండారెడ్డి బురుజు ప్రాంతాన్ని శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజలకు స్వచ్ఛత, ప్లాస్టిక్ నిర్మూలన, స్వచ్ఛ సర్వేక్షణ్, తడి చెత్త పొడి చెత్త వేరు లాంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. పరిశుభ్రతలో గత రెండున్నరేళ్లలో ప్రజల సహాకారం తో చాలా వరకు మెరుగుపరిచామన్నారు. పరిశుభ్రత నగరాల్లో కర్నూలు నగరాన్ని రాష్ట్రంలో అగ్రస్థానంలో నిలబెట్టడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. కమిషనర్ భార్గవ్ మాట్లాడుతూ మన నగర పరిశుభ్రత మన బాధ్యత అనే నినాదంతో ప్రతి ఒక్కరు సాధ్యమైనంత వరకు నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలన్నారు. అందరం కలిసికట్టుగా చెత్తపై సమరం చేస్తేనే స్వచ్ఛ నగరం సాధ్యమవుతుందని అన్నారు. కార్యక్రమంలో నగర పాలక ఆరోగ్యధికారి విశ్వేశ్వర రెడ్డి, శానిటేషన్ సూపర్వైజర్ నాగరాజు, ఇంస్పెక్టర్లు ఆర్.రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విశ్వకర్మ జయంతి వేడుకలు



కోడూమూరు, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : కర్నూలు జిల్లా కోడుమూరు అసెంబ్లీ కోడుమూరు నగరంలో విశ్వగురువు విశ్వాన్ని సష్టించిన విశ్వగురువు విశ్వకర్మ జయంతి సందర్భంగా శ్రీరాములవారి దేవాలయం దగ్గర నుండి శ్రీకాలిక దేవి దేవాలయం వరకు ర్యాలీగా తరలి వెళ్లి అమ్మవారిని దర్శించుకొని యజ్ఞం చేసిన తదనంతరం వీరబ్రహ్మం ప్రముఖ మిస్సైల్ సైంటిస్ట్కి మన భారత ప్రధాని నరేంద్రమోడీ జన్మదినోత్సవం సందర్భంగా వారి చిత్రపటంతో సన్మానించడం సన్మాన కార్యక్రమంలో విశ్వకర్మ అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వర్లు వెంకట శ్రీనివాస అచ్యారి షణ్ముఖఆచారి కమిటి సభ్యులు పాల్గొని శ్రీలక్ష్మి వెంకటేశ్వర దేవాలయ కమిటీ చైర్మన్ ఎద్దులమహేశ్వర్ రెడ్డి బిజెపి నాయకులను వేల్పులగోపాల్ మురళినాయుడు బెస్తఈరన్నలను సన్మానించడం జరిగిన అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాలుపంచుకొనడం జరిగినది.

## రాష్ట్ర వర్క్ షాప్ ముగింపు



కర్నూలు, సెప్టెంబర్ 17, మనం న్యూస్: కర్నూలు నగరంలోని, పాతబస్తీ, శ్రీ లక్ష్మి నరసింహ స్వామీ కళ్యాణ మండపంలో ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎఐఆర్ టిఎఫ్) ఆధ్వర్యంలో నెల 15, 16తేదీల్లో రాష్ట్ర వర్క్ షాప్ అధ్యక్షులు శివాజీ అధ్యక్షతన నిర్వహించారు. రెండవ రోజు ఆదివారం వర్క్ షాప్ ముగింపు కార్యక్రమానికి సిఐటియు జాతీయ కార్యదర్శి ఎం.ఎ.గపూర్,ఎఐఆర్ టిఎఫ్ కార్యదర్శి ముజఫర్ అహమ్మద్, కోశాధికారి శ్రీనివాసులు,కమిటీ ముఖ్య నాయకులు దుర్గారావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎం.ఎ.గపూర్ మాట్లాడారు.ట్రాన్స్ పోర్ట్ రంగం అత్యంత ప్రాముఖ్యత కలిగిన రంగం అన్నారు. ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థలో కనీస వేతనం అమలు చేయటంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలం చెందాయని చెప్పారు. పనిగంటలు సైతం పట్టించుకునే నాధుడు కరువయ్యారు అని పేర్కొన్నారు. ఆటో వర్కర్లు, ట్రాన్స్ పోర్ట్ వర్కర్లకు ప్రమాదంలో మతి చెందిన కార్మికులకు ఆర్థిక సహాకారం అందించేలా ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత విస్మరించారని ఆవేదన చెందారు. రవాణా రంగాన్ని విస్మరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటాలు నిర్వహిస్తామని వారు అన్నారు రమణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఉచిత ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని పెట్రోల్ డీజిల్ జీఎస్టీ పరిధిలోకి తేవాలని ఈ చలానా విధానాన్ని రద్దు చేయాలని తదితర సమస్యలపై పోరాటాలు ఉధతం చేయాలని వారు పిలుపునిచ్చారు .ఈ వర్క్ షాప్ కు వివిధ జిల్లాల నుంచి వచ్చిన రవాణా రంగా ప్రతినిధులు హాజరయ్యారు.



## సీఎం పర్యటనను విజయవంతం చేయండి

- జిల్లా కలెక్టర్ డా.జి.సృజన



కర్నూలు, సెప్టెంబర్ 17, మనం న్యూస్ : ఈ నెల 19వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ నుండి 77 చెరువులకు నీరు అందించే పథకాన్ని ప్రారంభించనున్న సందర్భంగా ఏర్పాట్లలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పర్యటనను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సజన సంబంధిత అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఆదివారం కష్ణగిరి మండలం లక్కసాగరం పంప్ హౌస్ వద్దజిల్లా ఎస్పీ కష్ణకాంత్, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్యల తో కలిసి జిల్లా కలెక్టర్ డా.జి.సృజన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎటువంటి పొరపాట్లకు తావివ్వకుండా పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. వేదిక వద్ద గ్రీన్ రూమ్ ఏర్పాటు చేయాలని పేర్కొ న్నారు. పంప్ హౌజ్ భవనాన్ని ఆకట్టుకునే రీతిలో డెకరేషన్ చేయాలని ఇంఛార్జి ఐసిడిఎస్ పిడిని అదేశించారు. పైలన్ ప్రారంభించే ప్రదేశంలో పెండింగ్లో ఉన్న పనులను పర్యవేక్షి స్తూ ఎప్పటికి అపుడు సంబంధిత పనుల గురించి సమాచారం ఇస్తూ ఉండాలని జిల్లా పరిషత్ సీఈఓని అదేశించారు. అదే విదంగా రోడ్డు మార్గంలో ఇరువైపులా తొలగించిన పిచ్చి మొక్కలను తీసివేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిపిఓని అదేశించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్ఈ రెడ్డి శేఖర్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్ఈ నాగరాజు, పంచాయతీ రాజ్ ఎస్ఈ సుబ్రమణ్యం, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, డిపిఓ నాగ రాజు నాయుడు, ఇంఛార్జి ఐసిడిఎస్ పిడి వెంకటలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు

- డిసిసి అధ్యక్షుడు యం.సుధాకర్ బాబు

కర్నూలు,సెప్టెంబర్ 17,మనం న్యూస్ : కర్నూలు జిల్లా సోదర సోదరీ మణులకు కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు శ్రేయోభిలాషులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ యం సుధాకర్ బాబు గారు వినాయక చవితి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. హిందువులకు ముఖ్యమైన పండుగల్లో వినాయక చవితి పెద్ద పండుగని కావున హిందూ సోదరులు కుటుంబ సభ్యులతో ఈ పండుగను ఆనందంగా జరుపుకొని గణనాధుని కపకు పాత్రులు కాగలరని తొమ్మిది రోజులు జరిగే నవరాత్రి ఉత్సవాలలో కుల, మత, పెద్ద, చిన్న అనే తారతమ్యం లేకుండా అందరూ కలిసి ప్రతి వీధిలో వినాయకుని విగ్రహాలు ప్రతిష్ఠించి పూజలు చేసుకోవడం సాంస్కతిక కార్యక్రమాలతో చాలా ఆనందంగా జరుపుకోవడం ఈ పండుగ ప్రత్యేకత అని అధికారులు చొరవ తీసుకొని వినాయకుల విగ్రహాల వద్ద పరిశుభ్రమైన వాతావరణం కల్పించగలరని సుధాకర్ బాబు గారు కర్నూలు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను కోరారు.

# సిఎం పర్యటనను విజయవంతం చేయండి

- 1000 మందితో పోలీసు బందోబస్తు ఏర్పాట్లు
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్, జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి



డోన్, సెప్టెంబర్ 17, మనం న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి చిన్న పొరపాట్లకు తావివ్వకుండా అన్ని రకాల ముందస్తు జాగ్రత్తలు తీసుకొని చర్యలు తీసుకుని సీఎం పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం స్థానిక ప్రభుత్వ అతిథి గహంలో ఈనెల 19న సీఎం పర్యటన పకడ్బందీ ఏర్పాట్లపై ముఖ్యమంత్రి కార్యక్రమాల పరిశీలకులు తలశిల రఘురాం, జిల్లా ఎస్.పి రఘువీర్ రెడ్డి, జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమంలో ఎలాంటిలోపాలు లేకుండా సూక్ష్మస్థాయిలో పరిశీలించుకుని విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. బందోబస్తు, బహిరంగ సభావేధిక, హెలిప్యాడ్లలో ప్రోటోకాల్ ప్రకారం అధికారులకు అప్పగించిన పనులను పరిశీలిస్తూ త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. హెలిప్యాడ్, మీటింగ్ సమీపాల్లో



ఏర్పాటు చేసిన సేఫ్ రూముల్లో అత్యవసర మందులతో పాటు నిపుణులైన డాక్టర్లు సిద్ధంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ, జిల్లా ఆసుపత్రి వైద్యాధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడంతో పాటు అవసరమైన జనరేటర్లను సిద్ధంగా ఉంచుకోవాలని ఏపీఎస్పిడిసిఎల్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా ఎస్పి కె.రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి భద్రత దష్ట్యా అన్ని భద్రతా చర్యలు చేపట్టామన్నారు. బందోబస్తును వివిధ కేటగిరిలుగా విభజించి, భద్రత ఏర్పాట్లు చేసామని,ఒక్కొక్క విభాగానికి ఒక్కొక్క పోలీసు ఉన్నతాధికారిని బాధ్యులుగా నియమించామన్నారు. ముఖ్యమంత్రి పర్యటనలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టామన్నారు. సుమారు 1000 మంది పోలీసు అధికారులతో బందోబస్తు ఏర్పాట్లు చేపట్టామని ఎస్పీ వివరించారు. అంతకుముందు హెలిప్యాడ్, బహిరంగ సభా వేదికలను రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ తలసిల రఘురాం, జిల్లా కలెక్టర్ ఎస్పిలు పరిశీలించి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. అనంతరం 40 కోట్ల రూపాయలతో నిర్మిస్తోన్న వంద పడకల ఆసుపత్రి భవనాలను మంత్రి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పుల్లయ్య, డైరెక్టర్ రంగబాబు, అన్ని శాఖల జిల్లాధికారులు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి జె.వి సంతోష్, డోన్ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

# వినాయక విగ్రహాలకు విరాళం అందజేసిన టి.జి

- ఒక్కో విగ్రహానికి రూ. 7500 చొప్పున అందజేత

కర్నూలు,సెప్టెంబర్ 17, మనం న్యూస్: కర్నూలు నగర ప్రజలు వినాయక చవితి ఉత్సవాలను వైభవంగా జరుపుకోవాలని కర్నూలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంఛార్జి టి.జి భరత్ అన్నారు. మౌర్య ఇన్ లోని ఆయన కార్యాలయంలో నగరంలోని 150 ప్రాంతాల్లో వినాయక విగ్రహాలు ఏర్పాటుచేసుకున్న నిర్వాహకులకు టి.జి భరత్ విరాళాల చెక్కులు అందజేశారు. టి.జి.బి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక్కో విగ్రహానికి రూ. 7500 చొప్పున అందించారు. అనంతరం టి.జి భరత్ మాట్లాడుతూ తమ టిజిబి యూత్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నగరంలో ఏర్పాటుచేసుకుంటున్న వినాయక విగ్రహాలకు తమ వంతు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది కూడా విరాళాలు అందిస్తున్నట్లు చెప్పారు. వినాయకుడి మండపాల నిర్వాహకులు తమను ఇంకా సంప్రదిస్తున్నారన్నారు. తమ టిజిబి యూత్ తరుపున అవసరమైన సహకారం అందిస్తున్నట్లు చెప్పారు. ఉత్సవాలు వైభవంగా నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా విరాళాలు అందుకున్న నిర్వాహకులు సంతోషం వ్యక్తం చేశారు. తమకు అండగా ఉంటున్న టి.జి భరత్ కు వారు కతజ్ఞతలు తెలిపారు.





## అంగన్‌వాడీకి సీఐటీయూ ఏఐటీయుసి సంఘీభావం



ఇల్లందు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): ఇల్లందు సీఐటీయు, ఏఐటియుసిల అధ్వర్యంలో ఆదివారం అంగన్ వాడి ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనం రూ.26000 లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇల్లందు తహశీల్దారు కార్యాలయం ఎదుట చేస్తున్న సమ్మె ఏడో రోజుకు చేరుకుంది. ఆదివారం సమ్మె శిబిరాన్ని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అబ్దుల్ నబి, ఏఐటీయుసి జిల్లా నేత దేవర కొండ శంకర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. వెంటనే అంగన్ వాడీల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మోజెస్, మన్యం మోహన్ రావు, కూకట్ల శంకర్, ఆర్ బీ జనార్ధన్ రాజు లు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సమ్మె లో ఫాతిమా,రాంబాయి, బత్తుల దేవేంద్ర, మమత, నాగలక్ష్మి, వసంత, కారం పద్మ, సుజాత, వెంకట రమణ, అరుణ, వెంకటమ్మ, జయా, రాణి, విజయ, లక్ష్మి పద్మ, సమ్మెలో తదితరులు పాల్గొన్నారు.

## దోస్త్ ప్రవేశాలకు చివరి అవకాశం




మణుగూరు సెప్టెంబర్ 17, (మనం న్యూస్) : ప్రభుత్వ డిగ్రీ కళాశాల మణుగూర్చుడఖాళీ సీట్ల భర్తీకి ఈ నెల 21వ తేదీ నుండి 24 వరకు చివరి విడత ప్రవేశాలకు అవకాశం ఉందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ పత్రిక ప్రకటనలో తెలియజేశారు. ఇది చివరి అవకాశం అని, విద్యార్థులు వినియోగించుకోవాలని కోరారు. మణుగూరు డిగ్రీ కళాశాలలో బిఏ ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియం, బికాం కంప్యూటర్స్, బిఎస్సి ఎంపీసీ, బి జెడ్ సి నందు ఖాళీగా ఉన్న సీట్లు నందు ప్రవేశం పొందవచ్చునని తెలియజేశారు.

## సెప్టెంబర్ 17 విద్రోహమే

- సిపిఐ(ఎమ్.ఎల్)న్యూడెమోక్రసి ఏరియా నేత జే.సీతారామయ్య



ఇల్లందుచ సెప్టెంబర్ 17, (మనం న్యూస్): ప్రజల రక్తం ఏరులా పారిన రోజు విద్రోహమే కాని మరొకటి కాదని ఇల్లందు సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ ఏరియా సీతారామయ్య పేర్కొన్నారు. ఆదివారం ఇల్లందు రిటైర్డ్ ఉద్యోగుల పెన్షనర్ భవన్ లో ఎండిరాసుద్దీన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో ఆయన మాట్లాడుతూ దోపిడి పీడనలకు వ్యతిరేకంగా పోరాడుతున్న కమ్యూనిస్టులపై ఉక్కుపాదం మోపడాన్ని విమోచన, విలీనం, జాతీయ సమైక్యత అంటూ ప్రజా బిఆర్ఎస్, బిజెపి శక్తులు మాట్లాడ టం చరిత్రను వక్రీకరించడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ రాష్ట్ర అధ్యక్షులు మోకాళ్ళ రమేష్, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి బి.రామ్ సింగ్, పిడి ఎస్యు జిల్లాఅధ్యక్షులు ఏ.సాంబ, ఇల్లందు మున్సిపల్ కౌన్సిలర్ రేల్ల నాగలక్ష్మి ప్రసంగించారు. కొండపల్లిశ్రీనివాసు, పి.లింగయ్య,రావూరి ఉపేందర్ రావు, బియ్యన్ని కాంతారావు, మండల వీరయ్య పాల్గొన్నారు.

## ఘనంగా విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలు



ఖమ్మం, సెప్టెంబర్ 17, (మనం బ్యూరో) : నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని విశ్వకర్మ చిత్రపటానికి పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బిసి సంక్షేమ శాఖ ద్వారా చేతి కుల వృత్తుల వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వం అన్ని వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశ పెట్టి అమలు పరుస్తున్నదని వివరించారు. ఈ కార్యక్రమంలో జెడ్పి చైర్మన్ లింగాల కమల రాజ్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్. వారియర్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు సింగరేణి జిఎం కార్యాలయంలో మట్టి విగ్రహాల పంపిణీ

ఇల్లందు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): ఇల్లందు ఏరియా సింగరేణి జియం కార్యాలయ ఆవరణలో ఆదివారం మట్టి విగ్రహాలను ఏరియా ఇన్చార్జి జనరల్ మేనేజర్ పంజాల శ్రీనివాసు అధ్యక్షతన ఆదివారం ఉచితంగా ఉద్యోగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మట్టి వినాయక విగ్రహాల పుజలతోనే పుణ్య ఫలం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఓటు జిఎం మల్లారపు మలయ్య, ఏ.జి.ఎం(ఐ.డి)యం.గిరిధరరావు, డి.జి.యం.(పర్సనల్) జి.వి. మోహన్ రావు, ఏరియా సర్వే అధికారి బాలాజీ నాయుడు,ఎస్టేట్ అధికారి శివ కుమార్,డిప్యూటీ మేనేజర్ మహేష్,సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొనారు. సెప్టెంబర్ 19 నుండి సామాజిక, ఆర్థిక సర్వే సింగరేణి యాజమాన్యం ఆధ్వర్యంలో సెప్టెంబర్ 19 నుండి ఇటీవల నూతన జెకె ఉపరితల గని విస్తరణ పనుల్లో భాగంగా నిర్వహిస్తున్న సామాజిక, ఆర్థిక సర్వేను విజయలక్ష్మి నగర్,తిలక్ నగర్ గ్రామాలలో సర్వేను గ్రామస్తులు అడ్డగించారు. వారి సందేహాలను నివృత్తి చేయడానికి శనివారం వై.సి.ఓ.ఎ క్లబ్ నందు ఏరియా ఇన్చార్జి జనరల్ మేనేజర్ పంజాల శ్రీనివాస్ అధ్యక్షతన ఆ గ్రామల ముఖ్య నేతలు, ప్రజా ప్రతినిధులు గ్రామస్తులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన జె కె ఉపరితల గని విస్తరణ ప్రాజెక్టుకు సంబంధించిన భూవిస్తరణ వివరాలను గ్రామల ముఖ్య నేతలు,ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులకు పవర్ పాయింట్ ద్వారా వివరించారు. తదుపరి వారికి కలిగిన సందేహాలను ఎస్ ఓ టు జిఎం మల్లారపు మల్లయ్య.



రెవెన్యూ ఇన్స్పెక్టర్ కామేశ్వరరావు నివృత్తి చేశారు. తదుపరి జి.యం మాట్లాడుతూ ఈ ప్రాజెక్టు వలన పరిసర గ్రామ ప్రజలకు వారి ఇండ్లకు ఎటువంటి ఇబ్బంది కలగదని,ఈ ప్రాజెక్టు ఇల్లందు ఏరియా మనుగడకు ముఖ్యమని,గ్రామస్తులు సింగరేణి సంస్థ రెవెన్యూ వారు మంగళవారం నుండి నిర్వహించే సామాజిక, ఆర్థిక సర్వేకు సహకరించాలని కోరగా దానికి వారు ఎలాంటి అభ్యంతరం లేదని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా సర్వే అధికారి బాలాజీ నాయుడు, ఎస్టేట్ అధికారి శివ కుమార్,డిప్యూటీ మేనేజర్ మహేష్,సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి,సర్పంచులు కవిత, ధనసరి స్రవంతి, ఎంపీటీసీ సురేందర్ ఇతర ముఖ్య నేతలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి

- దమ్మపేట నుంచి మందలపల్లి వరకు బైక్ ర్యాలీ
- వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

దమ్మపేట, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): దమ్మపేట మండల కేంద్రంలో, మందలపల్లిలో విశ్వకర్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అశ్వారావుపేట ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ముందుగా దమ్మపేటలోని పాల్వంచ రోడ్డు వద్ద ఉన్న బ్రహ్మం ఆలయం వద్ద జెండాను ఆవిష్కరించి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడే అందరితో సమావేశమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. దమ్మపేట పట్టణంలోని శివాలయానికి 50 లక్షలు, వేణుగోపాల స్వామి వారి ఆలయానికి 50లక్షలు ప్రభుత్వం తరుపున అభివృద్ధి కోసం మంజూరు చేయడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం దమ్మపేట నుంచి మందలపల్లి వరుకు నిర్వహించిన బైక్ ర్యాలీలో ఎంఎల్ఏ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు,వైస్ ఎంపీపీ దారా మల్లికార్జున్ రావు, సర్పంచ్‌లు ఉయ్యాల చిన్న వెంకటేశ్వర్లు, మడివి దుర్గ, దమ్మపేట టౌన్ ఆఖిల పార్టీ అధ్యక్షులు యార్లగడ్డ బాబు, చిన్నంశెట్టి సత్యనారాయణ, పగడాల రాంబాబు, అబ్దుల్ జిన్నా, పానుగంటి చిట్టి బాబు, వీరబాబు, ఉయ్యాల లక్ష్మినారాయణ,బండ్ల లక్ష్మయ్య, విశ్వకర్మ సంఘం పెద్దలు ఆలయ కమిటీ అధ్యక్షులు శ్రీ రామానుజ చారి గౌరవ సలహాదారులు నరసింహ చారి గురుస్వామి దమ్మపేట మండలం విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు దాస రోజు రామారావు, యువకులు, మహిళలు, తదితరులు ఉన్నారు.



## రేషన్ కోసం ఈ కేవైసీ తప్పనిసరి

- రేషన్ డీలర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సింగిశాల ప్రసాద్



కల్లూరు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): రేషన్ వినియోగదారులు రేషన్ కార్డులో నమోదైయున్న ప్రతి ఒక్క కుటుంబ సభ్యులు వారి ఆధార్ కార్డుకు రేషన్ కార్డులో ఉన్న తమ పేరును అనుసంధానం కోసం ఈ కేవైసీ చేయించుకోవాలని రేషన్ డీలర్ల జిల్లా ఉపాధ్యక్షులు మరియు మండల అధ్యక్షులు సింగిశాల ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క వినియోగదారులు మీ దగ్గరలో ఉన్న రేషన్ షాపుకువెళ్లి వేలిముద్ర ద్వారా గాని ఐరిష్ తో గాని మీ ఆదార్ కార్డును అనుసంధానం చేసుకోకపోతే ప్రభుత్వం ఇచ్చే రేషన్ బియ్యం నిలిచిపోయే అవకాశాలున్నాయని తెలిపారు. వీలైనంత త్వరగా ప్రతి ఒక్కరు ఈ కేవైసీ చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఏ రేషన్ షాపుకైనా వెళ్లి మీ కార్డు నంబర్ చూయించి ఈ కేవైసీ చేయించుకోవచ్చు. సాధ్యమైనంతవరకు మీ పేరు నమోదైన షాపులో చేయించుకోవడం ఉత్తమం. ఇతర రాష్ట్రాల్లో ఉన్నవారు వచ్చినప్పుడు చేయించుకోవచ్చు. రేషన్ కార్డులో పేరు లేని వారిని రేషన్ షాపుకు తీసుకురావాల్సిన అవసరం లేదని అన్నారు. కొత్తగా వచ్చిన కోడలు పుట్టింటి దగ్గర రేషన్ కార్డులో నమోదై ఉంటే అక్కడి కార్డు నంబర్ వ్రాసుకొని వచ్చి ఇక్కడ కూడా చేయించుకోవచ్చు. ఒకవేళ వారి పేరు కార్డులో తొలగించి ఉంటే ఎక్కడా కూడా ఈకేవైసీ చేయడానికి వీలుపడదు. షాపుకు వచ్చే ప్రతి ఒక్కరు తమ రేషన్ కార్డు తీసుకురావలసి ఉంటుంది. ఆధార్ కార్డును అప్ డేట్ చేసుకున్న తరువాత రేషన్ షాపుకు వచ్చి ఈ కేవైసీ చేయించుకోవాలి. ఆదార్ నంబర్‌కు అనుసంధానం కాకపోతే ప్రభుత్వం ఏదైనా మార్గదర్శకాలు ఇచ్చేవరకు వేచి చూడాలని తెలిపారు. ఇంకెలాంటి సందేహాలున్న సంబంధిత తహశీల్దార్ గాని స్థానిక డీలర్ ను గాని సంప్రదించగలరని కోరారు.

# ఎందరో త్యాగాల ఫలితం తెలంగాణ విమోచనం



ఏన్కూరు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితం తెలంగాణకు విమోచనమని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొవూరి నాగేశ్వరావు అన్నారు. తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా ఆదివారం మండలం పరిధిలోని తూతక లింగన్నపేట, భగవాన్ నాయక్ తండా, అరికాయలపాడు గ్రామాల్లో జాతీయ జెండాను ఎగురవేసి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు రజాకార్ల పాలనలో ఎన్నో దురాఘాతాలను అనుభవించారని, రజాకార్లు ఎందరో దేశభక్తులను చిత్రవధలకు గురిచేసి చంపేశారని, మహిళలను వివస్త్రలను చేసి బతకమ్మలు ఆడించారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి దుర్మారులను కాంగ్రెస్, కమ్యూనిస్టులు, అధికార బిఆర్ఎస్ పార్టీలు వెనకేసుకొస్తూ తెలంగాణ విమోచన దినోత్సవాన్ని జరపడానికి వెనకడుగు వేస్తూ ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. రజాకార్ల మెడలు వంచి తెలంగాణకు విముక్తి కల్పించిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ధైర్య, సాహసాలను కొనియాడారు. అలాంటి త్యాగధనుల త్యాగాలను కాంగ్రెస్, కమ్యూనిస్టులు తెలంగాణ సమాజానికి తెలియకుండా కనుమరుగు చేసారని తెలిపారు. తెలంగాణ వస్తే విమోచన దినోత్సవాన్ని అధికారికంగా జరుపుతామని మాయమాటలు చెప్పిన కేసీఆర్, అధికారంలోకి వచ్చిన తరువాత కుంటి సాకులు చెపుతున్నాడన్నారు. తెలంగాణ ప్రజలను ఊచకోత కోసిన నిజాం కాంగ్రెస్ మిత్రపక్షాలకు, కేసీఆర్‌కు దేవుడిలా కనిపిస్తున్నాడని దుయ్యబట్టారు. ఇలాంటి నాయకుల కల్లబొల్లి మాటలను తెలంగాణ ప్రజలు ఇకనైనా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ అధికారంలోకి వస్తే తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శులు గుగులోత్ శశికిరణ్, చింతనబోయిన రాందాస్, కార్యదర్శి గుగులోత్ మనోహర్, నాయకులు వజినేపల్లి దర్గయ్య, గుగులోత్ రాములు, ధర్మరాజుల హనుమంతరావు, ఏర్పుల భిక్షం, బగ్రోత్ రాంగోజి, వీరన్న, బాలా తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17 తెలంగాణ విద్రోహ దినమే

- మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నరసయ్య



ఇల్లందు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): సెప్టెంబర్ 17 ముమ్మాటికీ తెలంగాణ విద్రోహ దినమేనని మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నర్సయ్య పేర్కొన్నారు. ఇల్లందు సిపిఐ ఎంఎల్ ప్రజా పంథా కార్యాలయంలో ఆదివారం ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య పాల్గొని మాట్లాడుతూ పరాజయ ముఖంలో వున్న నిజాం ప్రభువును రక్షించడం, తెలంగాణాలో కమ్యూనిస్టుల పట్టును ధ్వంసం చేయడం, ప్రజల పోరాటాన్ని, కమ్యూనిస్టుల సాయుధ పోరాటాన్ని నెత్తురు టేరుల్లో ముంచడం 1948 సెప్టెంబర్ 17 పటేల్ పోలీస్ యాక్షన్ అసలు లక్ష్యమని, అందుకే సెప్టెంబర్ 17 తెలంగాణా సాయుధ పోరాటానికి, ప్రజల విజయాలకు విద్రోహం జరిగిన రోజు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు బుర్ర వెంకన్న, నాయకులు పిల్లి మల్లేష్ కే వీరన్న పిడిఎస్యు జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వి, శ్రీశ్రీ, గణేష్, పార్థు, తరుణ్, సాయి,తదితరులు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శించిన మదన్ లాల్

ఏన్కూరు, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): మండలంలో అనారోగ్యంతో మృతి చెందిన పలు కుటుంబాలను బీఆర్ఎస్ పార్టీ వైరా అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్ లాల్ పరామర్శించారు. ఆదివారం మండల పరిధిలోని గార్లఒడ్డు గ్రామంలో అనారోగ్యంతో మృతిచెందిన ఏగుముడి రాములు భౌతికాయాన్ని మాజీ ఎమ్మెల్యే మదన్ లాల్ సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. తొలుత నూకలంపాడు గ్రామంలో ఇటీవల మృతి చెందిన లేళ్ళ మనోజ్ కుమార్ పెద్దకర్మకు హాజరయ్యారు. మనోజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మేడేపల్లి గ్రామంలో భూక్య నాగులు దశదినకర్మకు హాజరై, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలను ఓదార్చి ధైర్యం చెప్పారు. అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో దిశా జిల్లా కమిటీ సభ్యులు బాదావత్ బాలాజీ, ఎంపీటీసీ వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, నాయకులు నామా వెంకయ్య, యంద్రాతి మోహన్ రావు, మాదినేని అశోక్, పొన్నం హరికృష్ణ, చీటి కోటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, భూక్య శివ, భూక్య బాలాజీ, పిల్లలమరి రాంబాబు, పూర్ణకంటి నాగరాజు, బట్టు హనుమంత రెడ్డి, షేక్ నజీర్, పండు తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ ఆద్వర్యంలో తెలంగాణ విలీన దినోత్సవం

ఖమ్మం, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ అధ్యక్షతన తెలంగాణ విలీన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. జవహర్ లాల్ నెహ్రూ సూచన మేరకు సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతృత్వంలో తెలంగాణాను భారత దేశంలో విలీనం చేసేందుకు చర్యలు తీసుకున్నారని అన్నారు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా రజాకార్ల దౌర్జన్యాలకు సాగిన పోరాటం నుండి విముక్తి పొందిన రోజు అని కొని యాడారు. అనంతరం హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న విజయ భేరి సభకు భారీ ఎత్తున బయల్దేరిన వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు పార్టీలకతీతంగా పెద్ద ఎత్తున హైదరాబాద్ తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పిసిసి సభ్యులు మహ్మద్ జావేద్, పీసీసీ సభ్యులు జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం, రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డెబోయిన నరసింహారావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు గజ్జెల్లి వెంకన్న, దేవత్ దివ్యా నాయక్, కొత్తపల్లి పుష్ప, మహమూద్, సంపటం నరసింహారావు, నల్లమోతు రవి, తదితర నాయకులు పాల్గొన్నారు.



## పల్లె ప్రకృతి వనాన్ని సందర్శించిన ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

బూర్గంపహాడ్, సెప్టెంబర్ 17, (మనం న్యూస్): బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీలో గల పల్లె ప్రకృతి వనాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎంఎల్ఏ రేగా కాంతారావు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెలు పట్టణాల అభివృద్ధి చెందుతున్నాయన్నారు. పునర్జీవన చర్యలో భాగంగా అడవులలో విస్తృతంగా మొక్కలు నాటడంతో పాటు రక్షణ చర్యలు తీసుకోవడం వల్ల దట్టమైన అడవులు ఏర్పడుతున్నాయన్నారు. గ్రామీణ ప్రజానీకానికి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించడం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీలలో మొక్కలు నాటడం వల్ల అందరికీ సౌకర్యంగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు జడ్పీటిసి పోశం నర్సింహారావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పూజారి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




# ఆసియా కప్ మనదే

## శ్రీలంకపై భారత్ ఘన విజయం

ఆసియా కప్ 2023ను టీమ్ఇండియా సొంతం చేసుకుంది. ఫైనల్లో శ్రీలంకను చిత్తుగా ఓడించి రికార్డుస్థాయిలో ఎనిమిదోసారి టైటిల్ను ఎగరేసుకుపోయింది. తొలుత బ్యాటింగ్ చేసిన లంక బ్యాటర్లు.. భారత బౌలర్ల ధాటికి విలవిల్లాడారు. మన బౌలర్ల దెబ్బకు లంక 50 పరుగులకే కుప్పకూలింది. ఈ స్వల్ప లక్ష్యాన్ని టీమ్ఇండియా వికెట్ నష్టపోకుండా 6.1 ఓవర్లలోనే ఛేదించింది. టీమ్ఇండియా ఈ మ్యాచ్లో లంకను 50 పరుగులకే ఆలౌట్ చేసి 23 ఏళ్ల పరాభావానికి ప్రతీకారం తీర్చుకుంది. 2000 సంవత్సరంలో ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ భారత్, శ్రీలంక మధ్య జరిగింది. షార్జా వేదికగా జరిగిన ఆ మ్యాచ్లో తొలుత బ్యాటింగ్ చేసిన లంక నిర్ణీత 50 ఓవర్లలో 299/5 స్కోరు చేసింది. అనంతరం లక్ష్య ఛేదనలో భారత బ్యాటర్లు పూర్తిగా విఫలమ్యారు. 54 పరుగులకే ఆలౌటై 245 రన్స్ తేడాతో ఘోర పరాజయాన్ని మూటగట్టుకుంది. దీంతో ఓ వన్డే టోర్నీ ఫైనల్లో తక్కువ స్కోరు చేసిన జట్టుగా భారత్ అనవసరపు రికార్డు అందుకుంది. ఇప్పుడు భారత్ అదే శ్రీలంకను 50 పరుగులకే ఆలౌట్ చేసి 28 ఏళ్ల తర్వాత ఆ ఓటమికి ప్రతీకారం తీర్చుకుంది.

మరిన్ని రికార్డులు

రోహిత్ శర్మ సారథ్యంలో భారత్కిది రెండో ఆసియా కప్. 2018లోనూ (బంగ్లాదేశ్తో ఫైనల్) హిట్మ్యాన్ కెప్టెన్సీలో టీమ్ఇండియా ఆసియా కప్ సాధించింది.

భారత్కు రెండుసార్లు ఆసియా కప్లు అందించిన మూడో కెప్టెన్గా రోహిత్ రికార్డు సృష్టించాడు. రోహిత్ కంటే ముందు (అజహరుద్దీన్ 1990, 1995), ధోనీ (2010, 2016) ఈ ఘనత అందుకున్నారు.

ఆసియా కప్లో అత్యల్ప స్కోరు (50) చేసిన జట్టు శ్రీలంక. అంతకుముందు ఈ రికార్డు బంగ్లాదేశ్ (87.. 2000లో పాకిస్థాన్) పేరిట ఉండేది.

వన్డేల్లో భారత్పై అత్యల్ప స్కోరు చేసిన జట్టు శ్రీలంక. 2014లో బంగ్లాదేశ్ 58 పరుగులు చేసింది.

ఈ మ్యాచ్లో భారత్ 263 బంతులు మిగిలుండగానే విజయం సాధించింది. బంతులపరంగా టీమ్ఇండియాకిదే అతి పెద్ద విజయం. అంతకన్నా ముందు 2001లో కెన్యాపై 231 బంతులు మిగిలి ఉండగానే విజయం సాధించింది.

ఓ వన్డే టోర్నీ ఫైనల్లో బంతులపరంగా అతిపెద్ద విజయం. అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియా (226 బంతులు ఇంగ్లాండ్పై 2003లో) పేరిట ఉండేది.

వన్డే టోర్నీ ఫైనల్లో 10 వికెట్ల తేడాతో విజయం సాధించడం ఇది మూడోసారి మాత్రమే. అంతకుముందు భారత్ (జింబాబ్వేపై 1998లో), ఆస్ట్రేలియా (ఇంగ్లాండ్పై 2003లో) ఈ ఘనత సాధించాయి.

భారత్కు ఇది ఎనిమిదో ఆసియా కప్. శ్రీలంక ఆరుసార్లు విజేతగా నిలిచింది.

# ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంక చిత్తు..

## 23 ఏళ్ల తర్వాత ప్రతీకారం తీర్చుకున్న భారత్

వన్డే ప్రపంచకప్ ముందు టీమ్ ఇండియా అద్భుత ప్రదర్శనతో ఆకట్టుకుంది. శ్రీలంక వేదికగా జరిగిన ఆసియాకప్–2023ను సొంతం చేసుకుంది. ఫైనల్ మ్యాచ్లో ఆతిథ్య జట్టు శ్రీలంకపై 10 వికెట్ల తేడాతో విజయం సాధించి, ఎనిమిదోసారి ఆసియాకప్ను దక్కించుకుంది. భారత బౌలర్ మహ్మద్ సిరాజ్ (6/21) శ్రీలంక బ్యాటింగ్ వెన్ను విరగొట్టిన వేళ 50 పరుగులకే లంకేయులు కుప్పకూలారు. ఆ తర్వాత బ్యాటింగ్కు దిగిన ఓపెనర్లు శుభ్మన్ గిల్ (27; 19 బంతుల్లో 6 ఫోర్లు), ఇషాన్ కిషన్ (23; 18 బంతుల్లో 3 ఫోర్లు) వికెట్ కోల్పోకుండా భారత్ను విజయ తీరాలకు చేర్చారు. అంతకు ముందు టాస్ గెలిచి బ్యాటింగ్కు దిగిన శ్రీలంక.. భారత బౌలర్ల దెబ్బకు 15.2 ఓవర్లలో 50 పరుగులకే కుప్పకూలింది. టీమ్ఇండియా పేసర్ మహమ్మద్ సిరాజ్ (6/21) ఒకే ఓవర్లో నాలుగు వికెట్లు తీసి శ్రీలంకను దెబ్బ కొట్టాడు. ఇదే క్రమంలో వన్డేల్లో తన అత్యుత్తమ గణాంకాలను నమోదు చేసుకున్నాడు. ఆసియా కప్లో అతడికిదే బెస్ట్ బౌలింగ్ కావడం విశేషం. శ్రీలంక ఇన్నింగ్స్లో కుశాల్ మెండిస్ (17) టాప్ స్కోరర్ కావడం గమనార్హం. ఐదుగురు బ్యాటర్లు డకౌట్గా పెవిలియన్కు చేరారు. కుశాల్ పెరీరా, సదీరా సమరవిక్రమ, చరిత్ అసలంక, ధనంజయ, డాసున్ శనక, పతిరన పరుగులేమీ చేయలేదు. మిగిలినవారిలో పాథుమ్ నిశాంక (2), ధనంజయ డిసిల్వా (4), దునిత్ వెల్లలాగె (8) సింగిల్ డిజిట్కే పరిమితమయ్యారు. చివర్లో దుషాన్ హేమంత (13) కాస్త పరుగులు చేయడంతో శ్రీలంక స్కోరు ఆమాత్రమైనా చేయగలిగింది. దీంతో భారత్ ఎదుట 51 పరుగుల స్వల్ప లక్ష్యం మాత్రమే ఉంది. సిరాజ్ 6 వికెట్లు.. హార్దిక్ పాండ్య మూడు, బుమ్రా ఒక వికెట్ తీశారు.



## క్యూరేటర్లు, గ్రౌండ్స్మెన్స్కు భారీ నజరానా

దిల్లీ: ఆసియా కప్ టోర్నీలో భాగంగా కొలంబో, క్యాండీ క్రికెట్ మైదానాల్లో పని చేసిన క్యూరేటర్లు, గ్రౌండ్స్మెన్స్కు భారీ నజరానాను ప్రకటించారు. ఆసియా క్రికెట్ కౌన్సిల్, శ్రీలంక క్రికెట్ ఆధ్వర్యంలో 50 వేల యూఎస్ డాలర్లను వారికి అందజేయనున్నట్లు బీసీసీఐ కార్యదర్శి, ఆసియా క్రికెట్ కౌన్సిల్ అధ్యక్షుడు జయ్షా వెల్లడించారు. వారి నిబద్ధత, కృషి వల్లే ఆసియా కప్ 2023 మరపురాని దృశ్యంగా మారిందని ట్వీట్ చేశారు. ఆసియా కప్ మ్యాచ్ల వేళ వర్షాలు పడినప్పుడల్లా గ్రౌండ్ సిబ్బంది వీలైనంత త్వరగా మైదానాలను తయారుచేసి అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే.

## ఒకే ఓవర్లో 4 వికెట్లు..

### సిరాజ్ దెబ్బకు శ్రీలంక బ్యాటర్ల బేజార్!

ఆసియా కప్ ఫైనల్లో శ్రీలంకపై భారత బౌలర్లు అదరగొట్టేస్తున్నారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఆనందం కాసేపైనా శ్రీలంక అభిమానులకు లేకుండాపోయింది. భారత బౌలర్ల ధాటికి లంక ఇన్నింగ్స్ పేకమేడలా కుప్పకూలుతోంది. మరీ ముఖ్యంగా మహమ్మద్ సిరాజ్ ఒకే ఓవర్లో నాలుగు వికెట్లు తీసి సంచలనం సృష్టించాడు. ఇదే క్రమంలో ఐదు వికెట్ల ప్రదర్శనతో దూసుకుపోతున్నాడు. తొలుత బుమ్రా వికెట్ల వేటను ప్రారంభించగా.. సిరాజ్ తన వంతు అందిపుచ్చుకున్నాడు. శ్రీలంక బ్యాటర్లు సమరవిక్రమ, చరిత్ అసలంక, డాసున్ శానకలను డకౌట్ చేసిన సిరాజ్.. ధనంజయ డిసిల్వా (4), నిస్సాంక (2)ను పెవిలియన్కు చేర్చాడు. దీంతో వన్డేల్లో 50+ వికెట్ల క్లబ్లోకి చేరిపోయాడు. వన్డే కెరీర్లో తొలిసారి ఐదు వికెట్ల ప్రదర్శన చేయడం విశేషం.





మనం సినిమా manamcinema

# అప్పుడు నేనూ విజయ్ దేవరకొండ నిరాశకు గురయ్యాం: నవీన్ పొలిశెట్టి

హీరోగా ఎదిగే క్రమంలో తాను ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నానని నటుడు నవీన్ పొలిశెట్టి తెలిపారు. ముంబయిలో అవకాశాల కోసం ప్రయత్నించిన రోజుల్లో కడుపునిండా భోజనం తినడానికి కూడా డబ్బుల్లేక బాధపడ్డానన్నారు. ఇక్కడ సక్సెస్ కంటే ముందు ఇలాంటి ఎన్నో కష్టాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని.. కాబట్టి సినిమా పరిశ్రమలోకి వచ్చేవారు వీటికి ముందుగానే సిద్ధపడాలని తెలిపారు. అనంతరం బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ గురించి మాట్లాడుతూ.. అతడు చనిపోయిన సమయంలో తాను ఎంతో బాధకు గురయ్యానని అన్నారు. ఆ బాధ నుంచి బయటకు రావడానికి రెండు నెలల సమయం పట్టిందన్నారు. 'లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్' రోజులను గుర్తు చేసుకుంటూ.. ''లైఫ్ ఈజ్ బ్యూటీఫుల్'లో నేనూ విజయ్ దేవరకొండ చిన్న రోల్స్ పోషించాం. హీరో పాత్ర కోసం మేమిద్దరం ఆడిషన్కు వెళ్లాం. చిన్న రోల్స్ ఇచ్చారు. అప్పుడు కాస్త నిరాశకు గురయ్యాం. అక్కడి నుంచి ఈ స్థాయి దాకా మేము రాగలిగామంటే ప్రేక్షకుల ఆదరణే కారణం. ఇప్పటికే మేమిద్దరం తరచూ మెస్సేజ్లు చేసుకుంటూ ఉంటాం'' అని ఆయన తెలిపారు.




# కూల్, స్టైలిష్గా విజయ్..

## ట్రెండింగ్లో లియో తెలుగు పోస్టర్

కోలీవుడ్ స్టార్ హీరో దళపతి విజయ్ సినిమాలకు తమిళంతో పాటు తెలుగులో కూడా సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఈ స్టార్ హీరో టైటిల్ రోల్లో నటిస్తున్న చిత్రం లియో. ఇప్పటికే విడుదల చేసిన లియో ఫస్ట్ లుక్, టైటిల్ ప్రోమో గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తున్నాయి. సితార ఎంటర్టైన్మెంట్స్ ముందుగా అందించిన అప్డేట్ ప్రకారం లియో తెలుగు పోస్టర్ను లాంఛ్ చేశారు మేకర్స్. విజయ్ కూల్గా, స్టైలిష్గా కనిపిస్తున్న తాజా నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. కశ్మీర్ లొకేషన్లో పరుగులు పెట్టడం కూడా పోస్టర్లో చూడొచ్చు. యాక్షన్ ఎంటర్టైనర్గా వస్తోన్న లియోకు లోకేశ్ కనగరాజ్ దర్శకత్వం వహిస్తున్నాడు. లియో నుంచి ఇప్పటికే రిలీజ్ చేసిన నా రెడీ సాంగ్ నెట్టింట మిలియన్ల సంఖ్యలో వ్యూస్ రాబడు తోంది. లియో అక్టోబర్ 19న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్గా విడుదల కానుంది. నిశ్శబ్ధంగా ఉంది.. యుద్ధానికి దూరంగా ఉండండి.. అనే క్యాప్షన్ ఇచ్చింది లోకేశ్ కనగరాజ్ టీం. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఈవెంట్స్ భాగంగా లియో ఆడియో లాంఛ్ ఈవెంట్ను సెప్టెంబర్ 30న కానీ, అక్టోబర్ 1న కానీ నిర్వహించేందుకు ప్లాన్ చేస్తున్నారని టాక్ నడుస్తోండగా.. మేకర్స్ నుంచి క్లారిటీ రావాల్సి ఉంది. లియోలో యాక్షన్ కింగ్ అర్జున్ హెరాల్ దాస్గా నటిస్తుండగా.. గ్లింప్స్ వీడియో నెట్టింట హల్ చల్ చేస్తూ క్యూరియాసిటీ పెంచుతోంది. మరోవైపు సంజయ్ దత్ ఆంటోనీ దాస్ గ్లింప్స్ కూడా నెట్టింట వైరల్ అవుతోంది.

లియో చిత్రంలో ప్రియా ఆనంద్, మలయాళ నటి శాంతి మాయాదేవి, మన్సూర్ అలీఖాన్, గౌతమ్ వాసు దేవ్మీనన్, మిస్కిన్, మాథ్యూ థామస్, సాండీ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సెవెన్ స్క్రీన్ స్టూడియోపై నిర్మిస్తున్న ఈ చిత్రానికి ఈ చిత్రానికి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్ డైరెక్టర్.

# ఆ సంగీత దర్శకుడితో కీర్తి సురేశ్ పెళ్లంటూ వార్తలు..

ప్రముఖ నటి కీర్తి సురేశ్ పెళ్లంటూ మళ్లీ రూమర్స్ తెరపైకి వచ్చాయి. సంగీత దర్శకుడు అనిరుధ్ని ఆమె వివాహం చేసుకోబోతున్నారని మరోసారి ఊహాగానాలు చక్కర్లు కొట్టాయి. ఈ క్రమంలో కీర్తి సురేశ్ తండ్రి సురేశ్ కుమార్ స్పందిం చారు. ఆ వార్తల్లో నిజం లేదంటూ వాటిని ఖండించారు. ఎవరో ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి రూమర్స్ క్రియేట్ చేస్తున్నారన్నారు. కీర్తి సురేశ్ పెళ్లిపై వదంతులు రావడం ఇదే తొలిసారి కాదు. గతంలో పలుమార్లు వచ్చిన రూమర్సును కీర్తి సురేశ్, ఆమె కుటుంబ సభ్యులు ఖండించినా మళ్లీ రావడం గమనార్హం. కీర్తి సురేశ్, అనిరుధ్ ప్రేమలో ఉన్నారని, త్వరలోనే వీరిద్దరూ మూడుముళ్ల బంధంతో ఒక్కటికానున్నరంటూ కొన్నాళ్ల క్రితమే పలు ఆంగ్ల పత్రికల్లో వార్తలు, నెట్టింట పోస్టు వెలిశాయి. ఆ సమయంలో కీర్తి స్పందిస్తూ.. ''నా పెళ్లి గురించి వస్తోన్న వార్తలు, పోస్టు చూసి షాకయ్యా. కొంతమంది నెటి జన్లు సోషల్ మీడియా వేదికగా ఇప్పటికే, మూడు, నాలుగు సార్లు నాకు పెళ్లి చేసేశారు. సమయం వచ్చినప్పుడు తప్పకుండా వివాహం చేసుకుంటా'' అని తెలిపారు. అనిరుధ్ తనకు మంచి స్నేహితుడని చెప్పారు. తన స్నేహితుడితో కలిసి దిగిన ఫొటోను కీర్తి సురేశ్ సోషల్ మీడియాలో పోస్ట్ చేయగా.. 'కీర్తికి కాబోయే వరుడు ఇతడే' అంటూ పలు వెబ్సైట్లు కథనాలు అల్లాయి. ఆ సమయంలో సురేశ్ కుమార్ వాటిని ఖండిస్తూ ఓ వీడియో విడుదల చేశారు. ''కీర్తి సురేశ్కు పెళ్లి కుదిరితే మీడియాకు, ప్రజలకు ముందుగా మేమే చెబుతాం. ఇలాంటి సున్నితమైన విషయా లపై రూమర్స్ క్రియేట్ చేయొద్దన్నారు.



Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Sree Seshasai Enterprises D.No: 3-88, Gosala village, Penamaluru Mandal, Krishna District 521151(AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.